నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
సోమవారం 25-3-2024 పేజీలు 16
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

# లేత పసుపు రంగులో రూ. వేల కోట్ల డ్రగ్స్

## అందంతా కొకైన్...మెధక్వలోన్ అనే ఖరీదైన డ్రగ్స్

## 49 శాంపిళ్లు పరీక్షిస్తే 48 లో అవే డ్రగ్స్

## ఇంత భారీ మొత్తంలో చిక్కడం దేశంలోనే తొలిసారి

## ఎఫ్ఐఆర్‌తో పాటు సుధీర్ఘ నివేదిక రూపొందించిన సీబిఐ



విశాఖపట్నం, మార్చి 24, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా సంచలనమైన విశాఖ డ్రగ్స్ కేసుపై సీబీఐ సుధీర్ఘ మైన నివేదిక రూపొందిస్తోంది. ఇంత పెద్ద మొత్తంలో ఖరీదైన డ్రగ్స్ లభ్యం కావడం దేశంలోనే మొదటి కేసుగా సీబీఐ భావిస్తోంది. ఇన్నేళ్ల సీబీఐ చరిత్రలో ఆశ్చర్యపోయే పలు అంశాలను జోడిస్తోంది. సంధ్య ఆక్వా పేరుతో ఇటీవల విశాఖలో దిగుమతి అయిన ఈ డ్రగ్స్‌లో కనీసం 20 నుంచి 30 శాతం మేరకు డ్రగ్స్ ఉండొచ్చని అధికారులు భావించారు. కానీ వాళ్ల అంచనాలను తలకిందులు చేస్తూ అన్ని ప్యాకెట్లలోనూ డ్రగ్స్ ఉన్నట్టు నిర్ధారణైంది. దీంతో సీబీఐతో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ నిఘా అధికారులంతా ఉలిక్కిపడ్డారు. అన్నింటిలో మిగతా 2లో

# క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలిద్దాం

## ప్రపంచ క్షయ దినోత్సవ ర్యాలీలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున



విశాఖపట్నం, మార్చి 24, మేజర్ న్యూస్ : జిల్లాలో క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించేందుకు జిల్లా యంత్రాంగం, వైద్యులు, నిక్షయ మిత్రలు, పారిశ్రామిక వేత్తలు కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మిగతా 2లో

# గంటా వస్తే అవంతికి చిక్కులే..!



## మిత్రుల మధ్య పోరు షురూ ఆఖరి ప్రయత్నం చేస్తున్న కోరాడ రాజబాబు భీమిలి నుంచే గంటా పోటీ



**విశాఖపట్నం, మార్చి 24, మేజర్‌న్యూస్ :** నిన్న మొన్నటి వరకూ మిత్రులుగా మెలిగిన వారిద్దరి మధ్య 2019 ఎన్నికలు అగ్గి రాజేశాయి. అంతకు ముందు ఇద్దరూ ప్రజారాజ్యం...కాంగ్రెస్...టీడీపీలలో చెట్టాపట్టాలేసుకుని తిరిగి ఆ తర్వాత మాత్రం ఆ ఇరువురూ అధికార ప్రతిపక్ష పార్టీల వైపు మారిపోయారు. చెరో పార్టీలో ఉంటూనే ఎవరికి వారు యమునా తీరు అన్న చందంగా వ్యవహరిస్తున్న వారిద్దరూ భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు...మరొకరు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. వైసీపీలో భీమిలి ఎమ్మెల్యేగా 2019లో పోటీ చేసి విజయం సాధించిన ముత్తంశెట్టి అనూహ్యంగా పర్యాటక శాఖ మంత్రిగా ఆ నియోజక వర్గంలో చక్రం తిప్పారు. అప్పటి వరకూ అదే నియోజక వర్గానికి విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించిన గంటా శ్రీనివాసరావు ప్రతి పక్షంలో ఉంటూ గుట్టు చప్పుడు కాకుండా మిన్నకుం డిపోయారు. అయితే ఇప్పుడు మళ్లీ ఎన్నికల సీజన్ వేడి ఆ నియోజక వర్గంలో కాకమీద ఉంది. వైసీపీ టికెట్‌పై ముత్తంశెట్టి మళ్లీ భీమిలి నుంచే బరిలోకి దిగుతుండగా అదే నియోజక వర్గం నుంచి తాను మళ్లీ పోటీ చేస్తానని గంటా శ్రీనివాసరావు గత కొద్ది మాసాలుగా అధిష్టానానికి చెబుతున్నారు. కానీ అధిష్టానం మాత్రం గంటాను చీపురుపల్లి వెళ్లాలని సూచించినా ఆయన మాత్రం ససేమిరా అంటూ వస్తున్నారు. ఊరు కానీ ఊరు...పైగా నా ఇంటికి దాదాపు మిగతా 2లో

# అత్యంత వైభవంగా అనంత పద్మనాభస్వామి తెప్పోత్సవం

## తరలి వచ్చిన వేలాది మంది భక్తులు

## అనంతుని నామంతో మారుమ్రోగిన కోనేరు



**పద్మనాభం, మార్చి24, మేజర్ న్యూస్ :** పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి కళ్యాణోత్సవాలలో బాగంగా శనివారం రాత్రి పద్మనాభం జంక్షను సమీపంలో ఉన్న కన్నయ్య కోనేరులో స్వామివారి తెప్పోత్సవంను అత్యంత వైభవంగా మిగతా 2లో

# అనకాపల్లి వైసీపీ ఎంపీగా రొంగలి జగన్నాధం!

## -పార్లమెంట్ పరిధిలో వెలమ సామాజిక వర్గానికే పెద్ద పీట.-ఇప్పటికే ప్రకటించిన వైసీపీ లిస్టులో పార్లమెంట్ బీసీ -ఈక్వేషన్ ఇదేనా?



అనకాపల్లి, మార్చి 23, మేజర్ న్యూస్: అధికార పార్టీ నుంచి అనకాపల్లి ఎంపీగా అభ్యర్థిగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాధంను బరిలోకి దింపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగు దేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి నుంచి రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ పేరు దాదాపుగా ఖరారు అయినట్లే. ఈయన వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో అదే మిగతా 2లో

# మాజీ మంత్రి బండారు అస్వస్థత

## -విశాఖలో గల ఆసుపత్రిలో చికిత్స





పరవాడ ,మార్చి 24, మేజర్ న్యూస్ ప్రతినిధి మాజీ మంత్రి, టీడీపి సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి ఆదివారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మండలంలో గల వెన్నెల పాలెం లో ఆయన స్వగృహంలో అస్వస్థత కు గురవడంతో కుటుంబ సభ్యులు హటాహుటిన విశాఖలో గల ఆయుష్మాన్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించి బండారు హై బీపీతోను సుగర్ లెవెల్స్ కు గురయ్యారని తెలిపారు. వైద్య చికిత్స అందిస్తూ విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యం కుదట పడుతుందని అన్నారు. ఇటీవల పెందుర్తి మిగతా 2లో

# అవ్వ..! తాత..! అండగా నిలవండి

## ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇవ్వండి

## -అంటిపేట ప్రచారంలో జోగారావు విజ్ఞప్తి



పార్వతీపురం మార్చి 24 మేజర్ న్యూస్.. అవ్వ తాత ఎలా ఉన్నారు. ఆరోగ్యం సహకరిస్తుందా..? సమయానికి పింఛన్ అందుతుందా..! మందులు కొనుక్కుంటున్నారా నెల రేషన్ బియ్యం ఇంటికి వస్తున్నాయా అంటూ యోగక్షేమాలు అడిగారు. ఈ ఆప్యాయ పలకరింపులు ఎవరో కుటుంబ సభ్యుల నుండి అంటే పొరపాటే సాక్షాత్తు పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు నోటి వెంట మిగతా 3లో

# ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన బిజెపి, జనసేన

విశాఖపట్నం, మార్చి 24, మేజర్‌న్యూస్ :రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను బిజెపి, జనసేన పార్టీలు వేర్వేరుగా ఆదివారం ప్రకటించాయి. బిజెపి అరకు ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత, అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్, విశాఖ ఉత్తరం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజును బిజెపి అధిష్టానం ప్రకటించింది. జనసేన అభ్యర్థులు జనసేన పార్టీ నుంచి పోటీ చేయనున్న ఎమ్మెల్యే అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఉత్తరాంధ్రలో ఇప్పటికే నెల్లిమర్ల, అనకాపల్లి అభ్య ర్థుల ప్రకటించిన ఆ పార్టీ అధిష్టానం పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంచకర్ల రమేష్ బాబును, ఎమ్మెల్యే అభ్యర్థిగా సుం దరపు విజయకు మార్‌ను ప్రకటించారు. విశాఖ దక్షిణంకు వంశీ కృష్ణ పేరును ప్రకటిస్తారని భావించినప్పటికీ... ఈ నియోజకవర్గాన్ని పెండింగ్ లో పెట్టారు.



బిజెపి ఎంపీ కొత్తపల్లి గీత



అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్



అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్



పెందుర్తి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు



ఎలమంచిలి జనసేన అభ్యర్థిగా సుందరపు విజయ్ కుమార్

# గంటా వస్తే అవంతికి చిక్కులే...!

మొదటిపేజీ తరువాయి

150 కిలోమీటర్ల దూరంలో తాను వెళ్లి పని చేసేది లేదని టీడీపీ అధిష్టానానికి చెప్పినా ఒక దశలో ఏ మాత్రం పట్టించుకోలేదు. కానీ తాజాగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో భీమిలి సీటు గంటాకే ఇవ్వాలని ఓ నిర్ణయానికి వచ్చినట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అధికారికంగా టీడీపీ ప్రకటించకపోయినా సానుకూల సంకేతాలు అయితే మాత్రం గంటాకు అనుకూలంగానే ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే గానీ జరిగితే ఆ నియోజక వర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్న ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు కాస్త ఇబ్బందులు తప్పేలా లేదు. గంటా చేసే రాజకీయ జిమ్మిక్కుల్లో ముత్తంశెట్టి ఏ మేరకు విజయం సాధిస్తారోనన్నది ఎన్నికల ఫలితాలను బట్టి తేలుతుంది. ఇప్పటికైతే ఆ నియోజక వర్గంలో గంటానే పవర్ ఫుల్‌గా అక్కడి ప్రజానీకం చెప్పుకుంటోంది. ఎక్కడి నుంచైనా పోటీ చేసి సునాయాసంగా విజయం సాధించే గంటాకే ఆ నియోజక వర్గం పట్టం కడతాదన్న భావన వ్యక్తమవుతోంది. వైసీపీ ప్రభంజనంలోనూ విశాఖ ఉత్తర నియోజక వర్గం నుంచి పోటీ చేసి దాదాపు 2 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందిన గంటా ఎక్కడి నుంచైనా గెలవగలరనే నమ్మకం ఉండడంతో ఈ సారి కూడా అదే ఫలితం రానుందా అనే లేక చరిత్ర కనుమరుగు కానుందా అనే వాదన వినిపిస్తోంది.

# మాజీ మంత్రి బండారు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే సీటు తనకు ఇవ్వాలి అంటూ బండారు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఎన్నికల పొత్తుల్లో భాగంగా పెందుర్తి ఎమ్మెల్యే సీటును జనసేన పార్టీకి కేటాయిస్తున్నట్లు వస్తున్న వార్తలకు బండారు పార్టీ నాయకుల వ్యవహార శైలి పై అసంతృప్తి చెందారు .మరోవైపు బండారుకు సీటు రాకన్న విషయం తెలియడంతో ఆయన ముఖ్య అనుచరులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు.బండారు వైసీపీ కూడా వైసిపి కూడా వెళ్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో బండారుకు సీటు రాకపోవడంతో మనోవేదనకు గురై అస్వస్థత చెందారని ముఖ్యులు అంటున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండారును పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పరామర్శిస్తున్నారు

## అనకాపల్లి వైసీపీ ఎంపీగా రొంగలి జగన్నాథం!

మొదటిపేజీ తరువాయి

సామాజిక వర్గంకు చెందిన రొంగలి జగన్నాథంను బరిలోకి దించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అనకాపల్లి జిల్లాలో పెద్దసంఖ్యలో వెలమ సామాజిక వర్గీయులు ఉన్నారు. గతంలో కూడా వెలమ సామాజిక వర్గానికి చెందిన చింతకాయల అయ్యన్నపాత్రుడు, సబ్బం హరి వంటి నాయకులు ఇక్కడి నుంచి మంచి మెజారిటీతో ఇక్కడ విజయం సాధించారు. జిల్లాలో వెలమలకు ఉన్న ప్రాధాన్యత గుర్తించి ఉమ్మడి కూటమి నుంచి జిల్లాలో బీజేపీకి అంత పట్టు లేకున్నా టిక్కెట్ కేటాయించింది. సీఎం రమేష్ కూడా తమ సామాజిక వర్గీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే ఇక్కడ నుండి బరిలోకి దిగుతున్నారు. సీఎం రమేష్కు ధీ కొనేది ఎవరనే అన్వేషణలో వైసీపీ పడింది. రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసిన వైసీపీ అనకాపల్లి అభ్యర్థిని ప్రకటించకపోవడానికి కారణం ఇదే. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును బరిలోకి దించాలని ఆలోచన చేసారు. కాని ఆయన కేవలం మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గానికే పరిమితం కావడం, మిగిలిన నియోజకవర్గాలపై ఆయనకు పట్టు లేకపో వడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు. ఇపుడు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రొంగలి పేరు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈయన 2014లో ఎస్ కోట నుండి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం రొంగలి యలమంచిలి నియోజక వర్గం పరిశీల కులుగా ఉన్నారు. ఉత్తరాంధ్రలో వైసీపీ అధిష్టానం వెలమ సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ అనకాపల్లి ఎంపి అభ్యర్థిగా రొంగలి జగన్నాథం పేరును దాదాపు ఖరారు చేసిందని తెలిసింది. రొంగలి వెలమ సామాజిక వర్గంలో మంచి పలుకుబడి ఉండడమే కాకుండా పెద్దసంఖ్యలో బంధువులు కూడా ఈ జిల్లాలో ఉండడం, ఆర్థికంగా కూడా బలీయమైన స్థితిలో ఉండ డంతో ఈయనకు టిక్కెట్ ఖరారు కావచ్చని పార్టీ వర్గాలు ద్వారా తెలిసింది.

## అత్యంత వైభవంగా అనంత పద్మనాభస్వామి తెప్పోత్సవం

మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. అయితే కుంతీమాధవస్వామి ఆలయం నుండి పట్టువస్త్రాలతో అలంకరించిన శ్రీదేవి,భూదేవి సమేతుడైన అనంతునిని పూల పల్లకిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పుర వీదుల గుండా ఊరేగింపుగా కన్నయ్య కోనేరు వద్దకు తీసుకువెళ్లి అర్చకులతో పాటు నెల్లిమర్ల మహాదుర్గ పీఠాధిపతి చిన్నస్వామి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం విద్యుత్ కాంతులు, పూలమాలలతో ఆకర్షణీయంగా అలంకరించి కోనేరులో ఉన్న హంస వాహనంపై వేంచేయించి గంగాదేవికి హారతలిచ్చి స్వామివారిని ఐదు సార్లు విహరింపజేసారు. ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించకుండా తెప్పోత్సవంను నిర్వహించారని ఈ ఓ.నానాజీబాబు చెప్పారు. అనంతుని నామంతో కోనేరు మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# లేత పసుపు రంగులో రూ. వేల కోట్ల డ్రగ్స్

మొదటిపేజీ తరువాయి

మాదకద్రవ్యాలు ఉన్నట్లు తేలడంతో మొత్తం 25 వేల కిలోల 'ఇన్‌యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్' లోనూ మాదకద్రవ్యాలు ఉనికి ఉన్నట్లు స్పష్టమైంది. ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ పోలీసులకు చిక్కడం దేశంలోనే తొలిసారి కావొచ్చునని నిఘా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వీటి విలువ రూ. వేల కోట్లల్లో ఉంటుందనేది అనధికారిక లెక్కల అంచనాగా చెబుతున్నారు. అతిపెద్ద అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ రాకెట్‌ను ఛేదించేందుకు సీబీఐ సుదీర్ఘ ఆపరేషన్ చేపట్టింది. ఆ వివరాలన్నింటినీ ఎఫ్ఐఆర్‌తో పాటు ఓ నివేదిక రూపంలో పొందుపరిచింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ మరింత దృష్టి సారించింది. ఎక్కడికక్కడ వివరాలను మరింత లోతుగా రాబట్టే యత్నం చేస్తోంది. 18న మధ్యాహ్నం సమాచారమందుకున్న సీబీఐ.. 55 గంటల పాటు సుదీర్ఘ ఆపరేషన్ చేపట్టి డ్రగ్స్ గుట్టురట్టు చేసింది. 20న రాత్రి 7.30 వరకూ పరీక్షలు కొనసాగించింది. బ్రెజిల్ నుంచి వచ్చిన సరకు మొత్తాన్నీ బయటకు తీసి వాటిని ఎన్‌వైకెయూ 0823944 నంబరు గల కంటెయినర్‌లోకి మార్చి దానికి సీబీఐ బ్రాస్ సీల్ వేసింది. ఆ తర్వాత సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మరికొందరు వ్యక్తులపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 29 రెడ్‌విత్ 8, 23, 38ల ప్రకారం కేసు నమోదు చేసింది.

**ఎలా పట్టుబడిందంటే...!**

ఈ నెల 18న ఇంటర్‌పోల్ నుంచి దిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయానికి ఓ మెయిల్ వచ్చింది. బ్రెజిల్ నుంచి విశాఖకి ఎస్ఈకేయూ 4375380 నంబరు కంటెయినర్ వస్తోంది... అందులో భారీగా డ్రగ్స్ ఉన్నాయి. మేం దాన్ని గుర్తించేలోగానే అది తమ పరిధిని దాటేసిందన్నది సారాంశం. 'మీరు దాన్ని పట్టుకుని తనిఖీ చేయండి' అని సూచించడంతో ఆ మెయిల్ ఆధారంగా సీబీఐ అధికారులు క్షణాల్లో స్పందించారు. నిమిషాల వ్యవధిలో సీబీఐ ఫిర్యాదు నమోదు చేసి రంగంలోకి దిగింది.సీబీఐ ఎస్పీ గౌరవ్‌మిట్టల్ నేతృత్వంలో డీఎస్పీలు ఉమేశ్ శర్మ, ఆకాశ్‌కుమార్ మీనాల పర్యవేక్షణలో మరికొందరితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. 'ప్రత్యేక ఆపరేషన్ కోసం దిల్లీ నుంచి మీ దగ్గరకు ఓ బృందం వస్తోంది. సహకారం కోసం కొందరు అధికారులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచండి' అని విశాఖలోని సీబీఐ విభాగానికి, కస్టమ్స్ శాఖకు సమాచారం రావడంతో ఈ మొత్తం డొంక కదిలింది. బృంద సభ్యులంతా తొలుత దిల్లీ నుంచి బెంగళూరుకు ఒక విమానంలో, అక్కడి నుంచి విశాఖకు మరో విమానంలో చేరుకున్నారు. ఈ నెల 18న సాయంత్రం దిల్లీ నుంచి బయల్దేరిన ఈ బృందం 19న ఉదయం 8.15 గంటలకు విశాఖ చేరుకుని ఆ తర్వాత నగరంలోని కస్టమ్స్ విభాగం ప్రిన్సిపల్ కమిషనర్‌ను కలిసి చేపట్టబోయే ఆపరేషన్ గురించి వివరించింది. బ్రెజిల్ నుంచి వచ్చిన కంటెయినర్ గురించి సమాచారం అడిగి తెలుసుకుంది. అది తమ ఆధీనంలోనే సురక్షితంగా ఉందని ప్రిన్సిపల్ కమిషనర్ చెప్పటంతో నేరుగా పోర్టుకు బయల్దేరి తనిఖీలు చేపట్టి మొత్తం సరుకు సీజ్ చేసి తమ అధీనంలోకి తెచ్చుకుంది.

అన్ని బస్తాల్లోనూ కొకైన్ డ్రగ్స్..!

గత వారంలో సంధ్య ఆక్వా అడ్రస్‌తో బ్రెజిల్ నుంచి నగరానికి వచ్చిన కంటెయినర్‌లోని 'ఇన్‌యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్' బస్తాల్లో పెద్ద ఎత్తున కొకైన్ సంబంధిత డ్రగ్స్ ఉన్నట్టు తేలింది. వాటి నుంచి 49 నమూనాల్ని తీసి పరీక్షించగా 48 నమూనాల్లో కొకైన్, మెథక్వలోన్ వంటి మాదక ద్రవ్యాలున్నట్లు సీబీఐ పేర్కొంది. ఈ నమూనాల్లో ఓపియం, మార్ఫిన్, హెరాయిన్, యాంఫిటమిన్, మెస్కలిన్ తదితర డ్రగ్స్ ఉనికి ఉందా...అనేది తెలుసుకునేందుకు 27 నమూనాలకు టెస్ట్–ఏ నిర్వహించగా... అన్నింటిలోనూ ఆ డ్రగ్స్ ఉన్నట్లు తేలింది. ఒక్కోటీ 25 కిలోల పరిమాణం కలిగిన వెయ్యి బస్తాల 'ఇన్‌యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్'ను 20 ప్యాలెట్‌లలో నింపి బ్రెజిల్ నుంచి కంటెయినర్‌లో విశాఖపట్నానికి తరలించారు. ఆ కంటెయినర్‌లోని ఒక్కో ప్యాకెట్ నుంచి ఒక్కోటి చొప్పున ర్యాండమ్‌గా 20 బస్తాలను సీబీఐ అధికారులు బయటకు తీసి నమూనాలను పరీక్షిస్తే దాదాపుగా అన్నింటిలోనూ డ్రగ్స్ ఉన్నట్లు తేలిపోయింది.

**లేత పసుపు రంగులో డ్రగ్స్ పొడి...!**

19న మధ్యాహ్నం 12.30 గంటలకు పోర్టుకు చేరుకున్న సీబీఐ, కస్టమ్స్ బృందాలు.. సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులకు తాము ఎందుకొచ్చామో వివరించి... తనిఖీలు ప్రారంభించాయి. కంటెయినర్‌లోని ఒక్కో ప్లాస్టిక్ బ్యాగ్ తీస్తుంటే... లేత పసుపు రంగు పొడి బయటపడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ) నుంచి తీసుకొచ్చిన 'నార్కోటిక్ డ్రగ్స్ డిటెక్షన్' కిట్‌ను ఉపయోగించి అధికారులు పరీక్షలు నిర్వహించారు. కొకైన్, మెథక్వలోన్ ఉనికిని గుర్తించేందుకు టెస్ట్–ఈ, ఓపియం, మార్ఫిన్, హెరాయిన్, యాంఫిటమిన్, మెస్కలిన్ వంటి వాటిని నిర్ధారించేందుకు టెస్ట్–ఏ, గంజాయి, హాషిష్, హాషిష్ ఆయిల్ వంటివి గుర్తించేందుకు టెస్ట్–బీ చేశారు. పరీక్షించిన నమూనాల్లో 'టెస్ట్–ఈ, టెస్ట్–ఏ'కు సంబంధించి మాదకద్రవ్యాలు ఉన్నట్లు తేలింది.

**సంధ్య ఆక్వా ప్రతినిధులకు ముచ్చెమటలు...!**

బ్రెజిల్ నుంచి వచ్చిన 'ఇన్ యాక్టివ్ డ్రైడ్ ఈస్ట్'లో మాదకద్రవ్యాలున్నట్లు తేలటంతో సీబీఐ అధికారులు అక్కడే ఉన్న సంధ్య ఆక్వా సంస్థ ప్రతినిధి ఆర్‌వీఎల్ఎన్ గంగాధర్‌ను ప్రశ్నించారు. తాము మొదటిసారి దీన్ని దిగుమతి చేసుకున్నామని, అందులో ఏమేం కలిసి ఉన్నాయనే దానిపై తమకు అవగాహన లేదని సమాధానమిచ్చారు. అదే సమయంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోర్టు ఉద్యోగులు పెద్ద ఎత్తున గుమికూడటంతో పరీక్షల నిర్వహణ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. అదే సమయంలో వర్షం పడే ఛాయలు కనిపించటంతో... సరకు మొత్తం తడిచిపోతే పాడైపోతుందంటూ సంధ్య ఆక్వా ప్రతినిధులు సీబీఐ అధికారులకు విన్నవించారు. సీబీఐ ఆ ప్యాలెట్లను రీప్యాక్ చేసి వాటిని కంటెయినర్‌లో భద్రపరచి సీల్ చేసింది. ఆ తర్వాత 20న ఉదయం 10.15 గంటల నుంచి మళ్లీ పరీక్షలు ప్రారంభించగా.. అన్ని నమూనాల్లోనూ డ్రగ్స్ మూలాలు బయటపడ్డాయి. సంధ్య ఆక్వా ప్రతినిధులు ఒక్కసారిగా కలవరపాటుకు గురయ్యారు. సీబీఐ అధికారులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు దాటవేశారని తేలిపోయింది.

# క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలిద్దాం

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. క్షయ స్వల్పకాలిక వ్యాధి అయినప్పటికీ క్రమం తప్పకుండా మందులు, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు తగిన వ్యాయామం చేయడం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని జిల్లా ప్రజలకు కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, క్షయ నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీకి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ వరకు కొనసాగిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్న క్షయ మహమ్మారిని కలిసికట్టుగా తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో 1200 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, మొండి క్షయతో బాధ పడుతున్న వ్యాధిగ్రస్తులు మరో 30 మంది వరకు ఉన్నారని అన్నారు. వీరందరికీ అవసరమైన మందులను ఎప్పటికపుడు అందించడం జరుగుతుందని తెలిపారు. వాటితో పాటు పారిశ్రామిక వేత్తలు అందిస్తున్న సిఎస్ఆర్ నిధులతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని ప్రతి నెల ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పౌష్టికాహార కిట్ల కొరకు ప్రతి నెల సుమారు రూ.5లక్షల వరకు సిఎస్ఆర్ నిధులను వెచ్చిస్తున్నామని, ఈ ఏడాది జనవరి వరకు పౌష్టికాహార కిట్లను రోగులకు అందించామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో పౌష్టికాహార కిట్లను అందజేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. మానవతా దృక్పధంతో రోగులకు మంచి చేయాలని బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు, క్షయవ్యాధి నివారణ కోసం కృషిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది, నిక్షయ మిత్రలను సత్కరించుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.జిల్లా యంత్రాంగం, వైద్యులు, వైద్య సిబ్బంది, నిక్షయ మిత్రలు, దాతల సహకారంతో జిల్లాలో క్షయ వ్యాధిని శత శాతం నిర్మూలించేందుకు కృషిచేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను తొలిసారి గుర్తించిన డా.రాబర్ట్ కోచ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారి వ్యాధికారక సూక్ష్మక్రిములను గుర్తించబడిన రోజున ప్రపంచ క్షయ దినోత్సవంగా జరుపు కుంటున్నామని గుర్తుచేశారు. క్షయను నిర్మూలించేందుకు ప్రతి ఏడాది ఒక నినాదంతో ముందుకు వెళ్తున్నామని, ఈ ఏడాది మనం క్షయవ్యాధిని నిర్మూలించగలం అనే నినాదంతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ చేయూతతో క్షయ రోగులకు ఇప్పటికే బలవర్ధక మైన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, రోగ నిర్ధారణ నుంచి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా అయ్యే వరకు అవసరమైన మందులు, వైద్యాన్ని అందించడం జరుగు తుందని అన్నారు. అనంతరం నిక్షయ మిత్రలు, ప్రతిభ కనబరచిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఇతర వైద్యులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. తొలుత క్షయ వ్యాధి నిర్మూలనపై ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శన ఆహుతులను అలరించింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా టీబి నియంత్రణ అధికారి డా. సిహెచ్.పూర్ణేంద్రబాబు తమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఆర్. సునీల్ కుమార్, ఎంఎడిటిసి డా.సత్యవేణి, పెందుర్తి సూపరింటెండెంట్ డా. ఎన్.ఆర్.కె.దొర, శ్రీకాకుళం విశ్రాంత జిల్లా టీబి నియంత్రణ అధికారి డా.ఎన్. అనూరాధ, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వి.ఎ. శ్రీనివాసరావు, పలువురు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ.! తాత..! అండగా నిలవండి

**మొదటిపేజీ తరువాయి**

వచ్చిన ఆప్యాయ అనురాగ పలకరింపులతో ఆ వృద్ధాప్య కుటుంబం పులకరించిపోయింది. తమకి ఎవరూ లేరన్న బాధను ఆ క్షణం మరిచిపోయి పెద్ద కొడుకుగా ఎమ్మెల్యే ఉన్నారన్న ధీమా వ్యక్తం చేయడం కనిపించింది. ఈ సంఘటన సీతానగరం మండలం అంటిపేట పంచాయతీ గ్రామంలో ఆదివారం ఉదయాన చోటుచేసుకుంది. ఎమ్మెల్యే అలజంగి క్షేత్రస్థాయి నాయకత్వం సర్పంచు ఎంపీటీసీ లతో కలిసి గ్రామంలో ఇంటింటా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని చేపట్టారు. ప్రతి కుటుంబాన్ని పేరుపేరునా పలకరిస్తూ వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన అమ్మ ఒడి, విద్యాదేవన వసతి దేవన జగనన్న చేయూత లతోపాటు అధిక సంఖ్యలో అందుకుంటున్న పింఛన్లు అమలు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ విద్యా వైద్య రంగాలలో నాడు నేడు కార్యక్రమాలు అమలు చేసి జగన్ తన ముద్ర వేసుకున్నారని ప్రజలకు వివరించారు. రానున్న కాలంలో సంక్షేమ పథకాల అమలు కొనసాగాలన్న రాష్ట్రం వికేంద్రీకరణ దిశగా ముందుకు సాగాలన్న అభివృద్ధి పదాన్ని నడవాలన్నా మరో మారు సీఎం జగన్మోహన్ రెడ్డికి మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్వతీపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా తనకు గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా గత ఐదేళ్లలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమయ్యానని అదే బాటలో మరో మారు కొనసాగి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మనసారా దీవించి గెలిపించాలని కోరారు. విపక్ష పార్టీలు గుంపుగొత్తుగా కూటమి పేరుతో ప్రజల్లోకి వచ్చి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తాయని జాగ్రత్తగా గమనించి వాటిని తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైయస్సార్ ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి నడుస్తాయని ధీమా పలికారు.

మార్గమధ్యంలో క్షతగాత్రున్ని పలకరింపు...

ఉదయం ఉదయాన్నే ప్రచారానికి వెళ్తున్న తనకు బొబ్బిలి నుండి అటుగా వస్తున్న ద్విచక్రాన్ని నడిపే వ్యక్తి రోడ్డుపై పడిపోవడానికి చూసి వెంటనే తన వాహన శ్రేణిని ఆపి క్షతగాత్రుని వద్దకు వెళ్లి తగిలిన గాయాలపై ఆరా తీసి ప్రమాదం లేదని తెలుసుకొని జాగ్రత్త చెప్పి వెళ్లారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని సాధన స్వాగతం పలికి మద్దతు తెలపడం కనిపించింది.

## వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ



పాయకరావుపేట మార్చి 24 మేజర్ న్యూస్.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పుట్టినరోజు పురస్కరించుకొని టిడిపి సీనియర్ నాయకులు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు,పట్టణ మాజీ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు,పాండురంగ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ యాళ్ళ వరహాల బాబు,టిడిపి యువ నాయకుడు గొల్లపల్లి నాగు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు,పాలు,రొట్టెలు పంపిణీ చేశారు.అనంతరం వీరంతా నక్కపల్లి వెళ్లి అనితను ఆమె నివాసంలో కలిసి గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవవరపు వెంకటేశ్వరరావు,నేలపు మహేష్ రెడ్డి,దేవవరపు ఆనంద్ కుమార్,బజంత్రీల శివ,గొంతినచలం,తలారి రాజా,సఖిలేటి నాగేశ్వరరావు,పడాల కోటి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పోషకాహార పక్షోత్సవాలు భాగస్వామ్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం



అచ్యుతాపురం మార్చి 24 మేజర్ న్యూస్:.(పిఎల్ఏ- నెంబర్ 8)సం దర్భంగా కొండకర్ల గ్రామంలో గర్భిణీలకు బాలింతలకు డ్వాక్రా మహిళలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్టూరు, గురజపలెం, దిబ్బపలం గ్రామంలో ఉంటున్న గర్భిణీలు ,బాలింతలు హాజరవ్వడం జరిగింది. విజయ వాహని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ అండ్ ఏషియన్ పెయింట్స్ నిర్వహిస్తున్న ఎస్ టూ పోషణ ప్రాజెక్ట్ ద్వారా గత రెండు సంవత్సరాలుగా ఆహారపు అలవాట్లపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇప్పుడు ప్రతి ఒక్కరు కూడా మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అలాగే వంటల ప్రోగ్రామ్స్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. అచ్చుతాపురం బ్లాక్ కోఆర్డినేటర్ హారిక మాట్లాడుతూ ప్రతి గర్భిణీ బాలింతలు తీసుకునే ఆహారంలో వైవిధ్యత ఉండాలని, అదేవిధంగా తల్లిపాలు ప్రాముఖ్యత, పిల్లలకు జంక్ ఫుడ్స్ పెట్టకూడదని, చెప్పడం జరిగింది. విజయ వాహని చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా గర్భిణీలకు బాలింతలకు గ్రో బాగ్స్, విత్తనాలను ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మా సంస్థ ఎన్నో రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రతి గర్భిణీ బాలింతలు కూడా రోజువారి ఆహారంలో ఏడు రకాల ఆహార పదార్థాలను తీసుకోవాలని, గర్భిణీ బాలింతలు ఆరు నెలల వరకు ఐరన్ అండ్ కాల్షియం టాబ్లెట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని కోరడం జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా అంగన్వాడీ బెనిఫిషియర్స్ కి గ్రో బ్యాగ్స్, సీడ్స్ నీ ప్రొవైడ్ చేయడం జరిగింది.. ఈ ప్రోగ్రాం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ తినాలని వంటల రూపంలో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోసిన సకీస్ సత్యవతి, రమణ కుమారి,లక్ష్మీ, అంగన్వాడి కార్యకర్తలు, హెల్త్ టీం తదితరులు హాజరవ్వడం జరిగింది...

## చిక్కాలను ఘనంగా సత్కరించిన వైసిపి నాయకులు



పాయకరావుపేట మార్చి 24 మేజర్ న్యూస్:జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావును పెంటకోట గ్రామంలో ఆయన నివాసంలో మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలు,శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పల్లెల దొర, గూటూరు వెంకటేశ్వరరావు,కొంతం నరేష్,పాలపర్తి సతీష్,పల్లెల వెంకట్,సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ,చేపల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మట్ల ఆదివారం




దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలోని వివిధ క్రైస్తవ చర్చిల్లో మటల ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని సీయోను, యూసిఐఎం, బేతేలు చర్చిల్లో క్రైస్తవ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఈత మిమ్మల్ని పువ్వులను గుచ్చి అలంకరణ చేసి మండల కేంద్రంలోని పురవీధుల గుండా తిరుగుతూ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, పాస్టర్లు, చిన్నారులు, పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుంచి టిడిపిలో పలువురు చేరికలు



పాయకరావుపేట మార్చి 24 మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత సమక్షంలో ఇతర పార్టీ నుంచి పలువురు టిడిపిలో చేరారు.వీరికి వంగలపూడి అనిత టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పల్లా విలియం కేరి, మల్లపురెడ్డి రమాకుమారి,బోడపాటి శ్రీను,వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు సన్నాహాలు



ఆరిలోవ, మార్చి 24, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీలో వెలసిన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ ఏప్రిల్ 19 నుంచి 23 వరకు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. 23 న మంగళవారం అమ్మవారి పండుగ తో ముగిస్తుందని అన్నారు. ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు మాట్లాడుతూ పండగ ఉత్సవాలకు కమిటీలను ఏర్పాటుచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు , ఆలయ కమిటీ అధ్యక్షులు ఒమ్మి రాజు, కార్యదర్శి కెర్రు తాతారావు, తేలు అప్పారావు, కోశాధికారి కంచు మూర్తి శ్రీనివాసరావు, సభ్యులు సీతారాం, సీరా అనంత్, సేనాపతి వెంకటేష్, ఎర్ర సంతోష్, వినయ్, మహేష్ , అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య 17
# విజయనగరం

## చదవడం మాకిష్టం బివిజ్ఞానం ఎంతో అవసరం



**తెర్లాం, మార్చి 24, మేజర్ న్యూస్:** విజ్ఞానం కోసం గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని స్థానిక గ్రంథాలయ అధికారిసి హెచ్ కృష్ణ మూర్తి ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మా కిష్టం అన్న కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ పిల్లల తో పాటు యువత వయో వృద్ధులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా మానసిక ఉల్లాసం తో పాటు విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థులకు లోకజ్ఞానం పెద్ద లకు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది అని ఆయన అన్నారు. అందుకు గ్రంథాలయాన్ని దేవాలయంగా మార్చుకొని పుస్తక పఠనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఆయనతో పాటు విద్యార్థులు యువత పాల్గొన్నారు.

## లక్ష్మి గణపతి ఆలయ ప్రతిష్ఠ
## కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి



**తెర్లాం, మార్చి 24, మేజర్న్యూస్:** మండల పరిధిలోని బూ రిపేట గ్రామంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న లక్ష్మీ గణపతి ఆలయ ప్రతిష్ట ఉత్సవాలకు బొబ్బిలి ఎమ్మెల్యే వెంకట నాయుడు హాజరై పూజలో పాల్గొని లక్ష్మీ గణపతిని దర్శించుకున్నారు. ఆదివారం అంగ రంగా వైభవంగా జరిగిన ఈ వేడుకలలో ఎమ్మెల్యే ఎస్వీ చిన అప్పల నాయుడు లక్ష్మీ గణపతి ఆశీర్వాదం తీసుకొని ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సన్మాన సత్కారాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలుగజేయాలని సిరిసంపదలు పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ లక్ష్మీ గణపతిని వేడుకొన్నారు. అలాగే గ్రామ అభివృద్ధిలో నడవాలని మరికొన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల వైస్ ఎంపీపీ చే పే న సత్యనారాయణ జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు నర్సిపల్లి బాబ్జి రావు లక్ష్మణరావుమాజీ జెడ్పిటిసి బోన్ అప్పలనాయుడు గ్రామ సర్పంచ్ బోరు మధుసూదన్ రావు ఉపసర్పంచ్ పలు గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## మరొకసారి మోడీకి అవకాశం కల్పించాలి



**రామభద్రపురం, మార్చి 24, మేజర్న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ బాదంపూడి శ్రీ నాగ రామలింగేశ్వరమ్మ కోరారు మండల కేంద్రంలో ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ దేనికి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మరొకసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇప్పటికే నరేంద్ర మోడీ హాయంలో దేశం అన్ని రంగాల్లో పరిణవిల్లుతుందని హాయ్ అన్నారు దేశ సమగ్రత దక్షిణం తదితర సంవత్సరాలలో ఎన్డీఏ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు అన్ని వర్గాల ప్రజలను ఆదరించడమే కాకుండా భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు ఇముడింపజేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు ఇటువంటి తరుణంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా బిజెపి గెలిపించడం మనందరి బాధ్యతని ఆయన అన్నారు.

# భక్తి శ్రద్ధలతో మట్టాలాదివారం

**బొబ్బిలి, మార్చి 24, మేజర్న్యూస్:** స్థానిక మహారాణి పేటలో గల సెయింట్ ఆంద్రూస్ లూథరన్ చర్చ్ నందు సంఘ సభ్యులు, క్రైస్తవ విశ్వాసులు భక్తి, శ్రద్ధలతో మట్టాలాదివారాన్ని చర్చ్ ఏ యి ఎల్ సి డెలిగేట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మట్టలు చేత పట్టుకొని ప్రార్ధనలు నిర్వహించారు. చర్చ్ పాస్టర్ రెవ పి జాన్ విక్టర్ క్రీస్తు సందేశాన్నిస్తూ క్రీస్తు మరణానికి 5 రోజులకు ముందుగా ఆయన పరిశుద్ధ పట్టణమైన యెరుషలేము లోనికి ప్రవేశించటాన్ని ఖార్జుర మట్టలతో స్వాగతించటాన్ని క్రైస్తవ విశ్వస్సులు మట్టాలాదివారాన్ని జరుపుకుంటారని అన్నారు. మానవాళి పాపవిమోచన కొరకు పరిశుద్ధుడైన క్రీస్తు ప్రభువు సిలువలో మరణించారని, క్రీస్తు సిలువ మరణం మానవాళి యెడల దేవుని ప్రేమను వెల్లడి చేస్తున్నదని అన్నారు. ప్రజలు క్షమాపణ, ప్రేమ, సహనం, శాంతి అలవరచుకొని క్రీస్తు



మార్గంలో నడవాలని బోధించారు. సంఘ ప్రతినిధులు బి రాజు, డేవిడ్ జె విక్టర్ లు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు చిదిమేస్తున్న జగన్ డ్రగ్స్ మాఫియా

### శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట, మార్చి 24, మేజర్న్యూస్:** యువత భవిష్యత్తు చిదిమేస్తున్న జగన్ డ్రగ్స్ మాఫియా ~ం చిదిమేస్తుంది అని ఎస్ కోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ అభ్యర్థిని కోళ్ల లలిత కుమారి అన్నారు ఆదివారం లక్కవరపుకోట మండల కేంద్రంలో ఉన్న తన స్వగృహంలోజరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ" టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఏపీని జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వ పాలనలో గంజాయి, డ్రగ్స్ రవాణాలో ఏపీ ని నెంబర్ వన్ స్థానానికి చేర్చారు అని విశాఖను స్టేట్ క్యాపిటల్గా మారుస్తానని చెప్పి...డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చారు. అని ఎద్దేవా చేసారు వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్ర రావు ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం వైసిపి సీనియర్ నేత, ఇత నికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.అని ఈ కంటైనర్ లో మార్ఫిన్, కోకైన్, మెస్కిలిన్ వంటి భయంకర మత్తు పదార్థాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొంది. అని తెలిపారు గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరిం చారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఇప్పుడు ఏకంగా డ్రై ఈసెట్ తో కలిపి 50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్,హెరాయిన్ మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ దొరికినట్లు సీబీఐ తన నివేదికలో పేర్కొంది.అని ఇదంతా ప్రభుత్వ నిఘా వైఫల్యమే కదా అన్నారు ఎక్కడా గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయి. అని అందరు అంటున్నారని



బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్ రెడ్డి తన అధికారులను అక్కడకు పంపారా అని ప్రశ్నించారు కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ఇళ్ళు,ఒళ్ళు,ప్రాణాలు నాశనం చేశారు అని ఇప్పుడు గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్ గా మారుస్తున్నారు అని దీనితో యువత భవిత పాపైపోతుందని ప్రజలు అంతా గమనిస్తున్నారని ఇలాంటి వ్యక్తి సీఎం గా ఇంకా కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా బ్రష్టు పట్టి పోతుందన్నారు సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూర్వకంగా తెలుగుదేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారు. అని తాడేపల్లి ప్రమేయం లేకుండా సీబీఐ దర్యాప్తు చేసి నిజాలు బయట పెట్టాలి కోరారు ఈ కార్యక్రమంలో ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, కోళ్ల కృష్ణ, కోళ్ల సన్యాసయ్య, జాగరపు ఆదినారాయణ, మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ లేని సమాజం అందరి లక్ష్యం కావాలి

### - ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్
### - జిల్లా కేంద్రంలో ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలేన దినోత్సవం

**విజయనగరం బ్యూరో, మార్చి 24, మేజర్న్యూస్:** క్షయ లేని సమాజం అందరి లక్ష్యం కావాలని ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్ పేర్కొన్నారు. ప్రపంచ టి.బి.దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యీ వ్యాధిపై ప్రజల్లో నెలకొని వున్న అపోహలను తొలగించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇది పూర్తిగా నయం చేయదగిన వ్యాధి అనే అంశంపై తగిన అవగాహన కలిగించాల్సి వుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ప్రస్తుత పరిస్థితుల్లో యీ వ్యాధి నిర్ధారణ మరింత సులువుగా మారిందని, దీనిని వినియోగించుకొని ప్రతి కేసును గుర్తించడం ద్వారా యీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమన్నారు. యీ వ్యాధి నయం చేసేందుకు ప్రభుత్వమే రోగులకు పూర్తిస్థాయిలో మందులు అందజేస్తోందని, వాటిని వైద్యులు సూచించిన విధంగా వినియోగించి వ్యాధిగ్రస్తులు యీ వ్యాధి నుంచి విముక్తి పొందాలన్నారు. జిల్లాలో పది మండలాల్లో క్షయ వ్యాధి చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి వ్యాధిగ్రస్తునికి నెలకు రూ.500 సహాయంగా అందజేయడం జరుగుతుందన్నారు. యీ సందర్భంగా జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించి, క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. క్షయవ్యాధిని కనుగొన్న రాబర్ట్ కోచ్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ సకాలంలో వ్యాధిని గుర్తించి మందులు వేసుకుంటే వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చున్నారు. ఆధునిక పద్ధతుల్లో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నందున టి.బి.నిర్ధారణ సులభతరమైందని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.గౌరీశంకర్ అన్నారు. ప్రతి గర్భిణీ ప్రసవం అయిన వెంటనే శిశువుకి బి.సి.జి. టీకా తక్షణమే వేయిస్తే ముమ్ముందు టి.బి. వ్యాధి సోకకుండా నియంత్రించగలమన్నారు. జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారిణి డా.రాణి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా యీ వ్యాధి నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. యీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎవరికి త్వరగా వ్యాపిస్తుంది, యీ వ్యాధి వల్ల శరీరంలో ఏ అవయవాలు ప్రభావితమవుతాయనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేనని కలిసిన కర్రోతు



**రామభద్రపురం, మార్చి 24, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు మంగళ గిరి పార్టీ కార్యాలయంలో ఆదివారం కలిశారు మాజీ మంత్రి సుజియ కృష్ణ రంగారావు ఆధ్వర్యంలో జనసేన ని కలిసి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో జి ల్లాలో పార్టీ విజయానికి కృషిచేసి ఎక్కువ మంది అభ్యర్థులను గెలిపిం చాల ని పవన్ కళ్యాణ్ సూచించినట్టు తెలిపారు అలాగా ఈ ప్రభుత్వ హా యంలో బీసీలకు ఎంతగానో నష్టపోయారన్న విషయాన్ని కూడా కర్రోతు పవన్ క ళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూ టమి విజయాన్ని అందరూ సైనికుల్లా పనిచేయాలని కోరినట్లు తెలిపారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి పలువురు చేరిక

**మాడుగుల, మార్చి 24, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి పైలా ప్రసాదరావు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పైలా ప్రసాద రావు సమక్షంలో వైసీపీకి చెందిన కోన శ్రీను, ముచ్చల రమణబాబు, కోరుకొండ వెంకునాయుడు, కోరుకొండ శివాజీ, ముచ్చల ఎరకునాయుడు, అప్పికొండ సురేష్, బంటు వరాహాల నాయుడు, అప్పికొండ అప్పారావు, కోన శ్రీను, కోన రాజుబాబు, పచ్చి పాల నగేష్ తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరావు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ కోరుకొండ సాంబమూర్తి, మాజీ సర్పంచ్‌లు కోరుకొండ సూరిఅప్పారావు, పెంటకోట రాము, మాజీ కోఆపరేటివ్ వైస్ ప్రెసిడెంట్



మడగల వెంకటరమణ, జనసేన గ్రామ నాయకులు పడాల శ్రీను, బంటు నాగరాజు, బీజేపీ నాయకులు ధర్మిశెట్టి నారాయణరావు, మూడు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# షిరిడీ సాయి 18వ వార్షికోత్సవం



**వంగర, మార్చి 24, మేజర్ న్యూస్:** మండలంలోని మడ్డువలస ప్రాజెక్టు జలాశయ పథకం సమీపాన సంజీవినీ పర్వతం మీదను ఉన్నటు వంటి షిరిడీ సాయిబాబా ఆలయం ఏర్పాటై నేటి సోమవారం నాటికి 18 ఏళ్లుకావస్తున్న సందర్భంగా 18వ వార్షి కోత్సవ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ తెలిపారు.నేడు సోమవారం నాడు షిరిడీ సాయిబాబా మందిరం లోబాబాకు ప్రత్యేక పూజలునిర్వహించనున్నారు. ముందుగానే ఆలయాన్ని ఆదివారం నాడు ముస్తాబు చేస్తు న్నారు.మామిడి కొమ్మలు, రకరకాల పుష్పలు, రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు.ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు భక్తుల కు అన్న సమారాదన కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు అలయకమిటీ సభ్యులు వి.అర్జునరావు తెలిపారు. 18 సంవత్సరాల క్రితం మడ్డువలస ఉద్యోగులు, తదితరులు సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. నాటినుండి నేటివరకు షిరిడీ సాయికి ప్రతీ గురువారం నాడు ఆయనకి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.మడ్డువలస చుట్టుపక్కల గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ప్రతీ లక్ష్మీవారం నాడు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూవస్తున్నారు.

# కొప్పరవలసలో చలి వెంద్రం ఏర్పాటు



**వంగర, మార్చి 24, మేజర్‌న్యూస్:** వచ్చి పోయే ప్రజలకు దాహార్తిని తీర్చ టానికి మండుతున్న ఎండ లను దృష్ట్యా వంగర మండలంలోని కొప్పర వలస గ్రామం వద్ద అర్అండ్ బీ రోడ్డుపక్కన ఏర్పాటు చేశారు. ఆదివా రం నాడు ఆ గ్రామానికి చెందిన జన సైనికులు ఆధ్వర్యం లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తూముల. యోగేంద్ర, సాదేం. రమేష్, రౌతు. హరికృష్ణ, నార్జాన, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని చలి వేం ద్రాన్ని ఏర్పాటు చేశారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో

# అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతి




**శ్రీకాకుళం, మార్చి 24, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి 23 వర్ధంతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం అయినది. 1974 ఆగస్టు 10న వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి గారు 2000 వరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి లక్ష సభ్యత్వం వరకు తీసుకువెళ్లారు. నిరంతరము ఉపాధ్యాయుల సంక్షేమానికి, అభివృద్ధికి, సమస్యల సాధనకు, ఉపాధ్యాయులు ఉద్యమాలలో క్రియాశీలకంగా వ్యవహరించడానికి ఎంతో కృషి చేసినారని వక్తలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మ ణ్ రావు, ఐ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర ఆఫీసు బ్యారెర్ ల తో పాటు రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్. బాబురావు బమ్మిడి శ్రీరామ మూర్తి లు పాల్గొన్నా రు. అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో పలువురి చేరిక



**పూసపాటిరేగ, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లాయి వలస గ్రామంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ జలపారి శివ ఆధ్వర్యంలో జనసేన తెదేపా నెల్లిమర్ల ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవ సమక్షంలో పలువురు గ్రామానికి చెందిన యువకులు జనసేన పార్టీలో ఆదివారం చేరారు. గ్రామంలో అభివృద్ధి కుంటుపడినందున, నాయకులు పట్టించుకోకపోవడం వలన వార్డు మెంబర్ కొంగరాపు శ్రీనివాసరావు తో పాటు గ్రామానికి చెందిన యువకులు జనసేన పార్టీ విధానాలు నచ్చి ఆ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. లోకం మాధవి కూడా మాట్లాడుతూ తనను గెలిపిస్తే గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు యువతకు ఉపాధి కల్పించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లోకం ప్రసాదు, నక్కన రమణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బాటిళ్లు స్వాధీనం



**మెలియాపుట్టి, మార్చి 24, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న స్వాధీ నం చేసుకొని ఒరిస్సాకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై రాజేష్ తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఎ సిబ్బంది తనిఖీలలో ఈ యొక్క మద్యం దొరికినట్లు తెలిపారు అయితే తరలించడానికి వినియోగించిన ద్విచక్ర వాహనం ఇద్దరు వ్యక్తులను తీసుకొని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రాజేష్ తెలిపారు.

# 90 మద్యం బాటిల్ల పట్టివేత



**పూసపాటిరేగ, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయతీ శివారు గ్రామీణ రైతుల చోడవరం వద్ద సీఐ వెంక టేశ్వరరావు ఎస్సై సన్యాసినాయుడు సిబ్బందితో కలిసి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్ లను మాటువేసి ఆదివారం పట్టుకున్నారు. మోటార్ సైకిల్ పై గైతుల చోడవరం కు చెందిన నల్ల గంగులు వివిధ బ్రాండ్లు అయినా 90 మద్యం బాటిల్లను తరలిస్తుండగా పోలీస్ సిబ్బందితో కలిసి మెగా వేసి పట్టుకున్నారు. పట్టుబడిన మద్యం బాటిల్ తో పాటు మోటార్ సైకిల్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆడబిడ్డల అభివృద్ధికి కలలకు రెక్కలు

## మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, మార్చి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ సారవకోట మండలంలో అంగూరు, అడ్డపనస గ్రామంలో గడప - గడపకు సూపర్ సిక్స్ పథకాల వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకట రమణ, పట్ట ఉమామహేశ్వర్ రావు, సర్పంచ్ ప్రతినిధి చీడి వెంకటరమణ, సాదు చిన్నికృష్ణం నాయుడు, సురవరపు తిరుపతి ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమని వివరిస్తూ ఆడపిల్లల చదువు కోసం కలలకు రెక్కలు అనే పథకాన్ని రూపొందించామని ఈ పథకం ద్వారా ఆడపిల్లల చదువు నిరాటంకంగా కొనసాగి వారి అభివృద్ధికి కారణం అవుతుందని, యువత ఉద్యోగ



ఉపాధి అవకాశాలకు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, తెలుగుదేశానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు.

# హృదయాలను కదిలించిన తండ్రి నీకో నమస్కారం నాటిక



నర్సీపట్నం, మార్చి 24, మేజర్ న్యూస్ : రోలుగుంట మండలం కుసర్లపూడిలో శ్రీ శ్రీ పెద్దింటమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి ప్రదర్శించిన "తండ్రీ నీకో నమస్కారం" నాటిక ప్రేక్షకుల హృదయాలను కదిలించింది. ఈ నాటికలో ప్రస్తుత సమాజంలో జరుగుచున్న కన్న తండ్రి పట్ల వివక్షత కళ్లకు కట్టినట్లు చూపించారు. కన్న తండ్రి పెంచి పెద్ద చేసే ఆస్తులు అంతస్తులు కోసమే వారసత్వం గానీ , తండ్రి యోగక్షేమాలు చూడడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని ప్రేక్షకుల హృదయాన్ని కదిలించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు మాట్లాడుతూ, తల్లిదండ్రుల పట్ల కొడుకుల నిర్లక్ష్య వైఖరిని ఈ నాటికలో తూర్పారబట్టారన్నారు. ప్రతి ఒక్కరూ తమను కన్న తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలు చూపించాలని, భవిష్యత్తులో కొడుకూ ఒక తండ్రి అవుతాడని, అప్పుడు తన పరిస్థితి ఏమిటో స్పష్టంగా చూపించారన్నారు. ఇది నాటికలా లేదని, మన కళ్ళ ముందు జరిగే జీవిత సత్యాలను, జీవన గతి అంతరాలను స్పష్టంగా చూపించారన్నారు. ప్రతి వ్యక్తి తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను దైవంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రతి ఆదివారం రోటరీ ఉచిత హెరీమియో, డెంటల్ వైద్య శిబిరం



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ అనకాపల్లి వారి అభయ్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం ఉచిత హెరీమియో, డెంటల్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో పరీక్షలతోపాటు అవసరమైన వారం దరికీ ఉచితంగా మందులు కూడా అందజేయడం జరుగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు పీజే నాయుడు, రోటరీ గవర్నర్ బుద్ద రమణాజీ అన్నారు. ఈ మేరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపును పట్టణంలో న్యూకాలనీలోగల రోటరీ కళ్యాణమండపంలో ఆదివారం ప్రారంభించారు. ఇక నుంచి ప్రతీ ఆదివారం ఇక్కడ హెరీమియో వైద్యులు డాక్టర్ విల్లూరి జోగినాయుడు, డాక్టర్ కృష్ణమూర్తి, డెంటల్ వైద్య లు డాక్టర్ సంజన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని క్లబ్ ప్రతి నిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ ఆడారి రామ కృష్ణ, ట్రెజరర్ రాపేటి నారాయణరావు, సానా త్రినాథ్. క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## అనకాపల్లి నియోజకవర్గ పరిశీలుకునికి ఘన స్వాగతం



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి రింగ్ రోడ్డు లో గల వైస్సార్సీపీ కార్యాలయంలో ఆదివారం అనకాపల్లి నియోజకవర్గ పరిశీలుకునికి ఘన స్వాగతం లభించింది. అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ స్వయంగా శరగడం చిన్నప్పలనాయుడుని సాధారంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, గంగుపా నాగేశ్వరావు, మలసాల కుమార్ రాజా, అనకాపల్లి మండల యువజన అధ్యక్షులు పల్లేల సాయి కిరణ్, బాధపు హరికృష్ణ పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి

## - ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్.



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిమలసాల భరత్ కుమార్ కుమద్దతుగా నరసింగరావుపేటపాత బర్మా కాలనీలోజి.వి.ఎంసి 82 వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జానకిరామరాజు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ కుమార్, ఆయన సతీమణి నివేదితలకు ఇక్కడి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, గంగుపాం నాగేశ్వరరావు, కుండల రామకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కడిమిశెట్టి సతీష్, ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ మున్నూరు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లు త్రినాథ్, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, నూకాంబిక దేవస్థానం డైరెక్టర్లు ఆడారి శ్రీనివాసరావు, కొండూరు రవీంద్ర, ఉగ్గిన శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కోణ ఉమా, యువజన విభాగ అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, ఈతలపాక శివ, కోట హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్స్ నడిశేట్టీ మధు, సోమదుల హేమ, ఎస్.జగన్ మోహన్, పలక వాసు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పిల్లా నరసింహారాజు, కూండ్రపు సత్తిబాబు, రాజాన శ్రీను, సింగంపల్లి నాగరాజు, ఈతలపాక మంగరాజు, చింతా రాంజీ, ఖాతా ముఖేష్, సతీష్ రెడ్డి, కాపరపు దివాకర్, సతీష్ రెడ్డి, భాషా, గుండా రమేష్ గుప్తా, మొగలపల్లి సుబ్బారావు, కే త్రీనాధ్, మూర్తి, డి.వి.వి.పి రాజు, పిల్లల శివ అప్పారావు, ఉమ్మిని పైడిరాజు, చింతలపూడి వాసు, పూడి సూరిబాబు, ఎన్ సతీష్, పేరూరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొణతాల కు మద్దతు ప్రకటించిన జోగేంద్ర మిత్ర బృందం



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు కాండ్రేగుల జోగేంద్ర , గోవింద బ్రదర్స్ మిత్రమండలి అనకాపల్లి జనసేన, బిజెపి, టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు మద్దతు ప్రకటించారు. గవరపాలెం పార్క్ సెంటర్లో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సుమారు 200 మంది యువకులు జనసేన పార్టీలో జాయిన్ అవ్వడానికి నిర్ణయించుకున్నారు. త్వరలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలోలో చేరేందుకు నిర్ణయించినట్లు తెలియజేశారు. రామకృష్ణ తోనే అనకాపల్లి అభివృద్ధి సాధ్యమని అనుభవం ఉన్న నిజాయితీ కలిగిన నేత రామకృష్ణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాడి త్రినాథ్, కాండ్రేగుల సునీల్, విల్లూరి బాలు, కాండ్రేగుల రాజేష్, కాండ్రేగుల శ్రీనివాస్, పెంటకోట అరవింద్, సత్యదేవ్, లోవ కుమార్, ఉమా మహేష్, శంకర్, బిఎం నాయుడు, మల్ల జగన్నాధ రావు, దీపక్, సంతోష్, శివయ్య, శిరీష్, కొప్పాక యూత్, కోట్ని వీధి యూత్, అగ్రహారం యూత్, రంగేళి బ్యాచ్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మపాలలో వైసీపీకి షాక్.

## భారీగా జనసేనలోకి చేరినయువత.



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం తుమ్మపాలలో వైసీపీకు భారీ షాక్ తగిలింది. మేజర్ పంచాయతీ తుమ్మపాలకు చెందిన సుమారు 200 మంది యువకులు ఆదివారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. యువ నాయకుడు బొడ్డపాటి రామ్ కుమార్ ఆధ్వర్యంలో వీరంతా మాజీ మంత్రి, అనకాపల్లి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. వీరికి రామకృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి పనిచేయాలని, పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయకత్వంలో జనసేన పార్టీ అనకాపల్లిలో గెలవడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో యువత జనసేనలో చేరడం, అండగా నిలవడం హర్షణీయమన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల నుండి వస్తున్న స్పందన రాబోయే మార్పులకు సంకేతమన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి బాబి, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# టిడిపిలో ఇరవై కుటుంబాల చేరిక



నర్సీపట్నం, మార్చి 24, మేజర్ న్యూస్ : మండలంలోని గుర%శీ%దొరపాలెం పంచాయతీ నుండి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. విశాఖ డైరీ స్థానిక కార్యదర్శి ముమ్మిన అప్పారావు, మాజీ ఉపసర్పంచ్ వేపాడ అర్జున్, ముమ్మిన రమేష్ వేపాడ చందు లతో పాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రానున్నది తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వమేనన్నారు. రోజురోజుకు తెలుగుదేశం పార్టీ ప్రజా బలంతో దూసుకుపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జడ్పిటిసి సుకల రమణమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నూకాంబిక అమ్మవారి పండగ చాటింపు



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి జాతర, కొత్త అమావాస్య, పండగ చాటింపు ఆలయ ఆవరణలో ఆదివారం ప్రారంభమైంది. ముందుగా ఆలయంలో ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ చాటింపు ప్రతిరోజు పట్టణ పురవీధుల్లో తిరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ సహా కమిషనర్ బండారి ప్రసాద్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బీసీసీఐ ఇంటర్ స్టేట్ ఉమెన్ అండర్-19 రన్నర్స్‌కు రూ. 20 లక్షల పారితోషికం

**దేశంలోనే మొదటి సారిగా ఉమెన్ టీ-20 లీగ్‌తో ఆంధ్రకు మంచి గుర్తింపు**

**ఉమెన్స్ టీ-20 లీగ్ స్ఫూర్తితోనే బీసీసీఐ ఉమెన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించారు**

**యువ క్రికెటర్ల పౌష్టికాహారం కోసం నెలకు రూ. 3 వేలు**

**ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి**



విశాఖపట్నం, మార్చి 24, మేజర్ న్యూస్ : దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఉమెన్స్ టీ-20 లీగ్ నిర్వహించడంతో దేశ వ్యాప్తంగా ఆంధ్రకు మంచి గుర్తింపు వచ్చిందని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీసీఐ ఇంటర్ స్టేట్ అండర్%--%19 ఉమెన్ టీ%--%20 ఛాంపియన్‌షిప్‌లో రన్నర్స్‌గా నిలిచిన ఏసీఏ ఉమెన్ జట్టు సభ్యులకు ఆదివారం పీఎం పాలెంలోని డా. వైఎస్సార్ ఏసీఏ%--%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వారిని రూ. 20 లక్షల పారితోషికంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి నాయకత్వంలో క్రికెట్‌లో ఎన్నో మార్పులు తీసుకువచ్చాము. జోనల్ లెవల్ దాటిన యువ క్రీడాకారుల పౌష్టికాహారం కోసం ఏప్రిల్ నుండి నెలకు రూ. 3 వేల చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇందుకుగాను ఏడాదికి రూ. 1.50 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఏడాది నుండి ఏపీఎల్‌తో పాటు ఉమెన్ ప్రీమియర్ లీగ్‌ను కూడా నిర్వహించడానికి అనుమతి కావాలని బీసీసీఐ కార్యదర్శి జైషాను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆంధ్ర నుంచి అంతర్జాతీయ క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలను రూపొందించాము. జాతీయ జట్టులో చోటు సంపాదించేలా ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లకు దేశంలో ఉత్తమ కోచింగ్‌తో పాటు ఇతర దేశాల్లో వరల్డ్ క్లాస్ శిక్షణ ఇప్పించాలని నిర్ణయించాము. అనంతరం ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ వి.చాముండేశ్వరనాథ్ టీమ్ సభ్యులకు ఎలక్ట్రానిక్ బైక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యురాలు ఎన్.గీత, ఏసీఏ సీఈవో డా. ఎం.వి.శివారెడ్డి, సీఎఫ్‌వో యం.నవీన్‌కుమార్, జనరల్ మేనేజర్లు యం.ఎస్.కుమార్, ఎస్.ఎం.ఎన్.రోహిత్ వర్మ, వీడీసీఏ జనరల్ సెక్రటరీ కె.పార్థసారథి, జాయింట్ సెక్రెటరీ జె.కె.ఎం.రాజు, టీమ్ కోచింగ్ స్టాఫ్, సెలక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కొణతాలకు మద్దతు తెలిపిన శిష్ట కరణ సాధికార సమితి.



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: జనసేన,తెలుగుదేశం, బిజెపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణని అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర శిష్ట కరణ సాధికార సమితి నాయకులు అక్కు మహంతి రాజా, అనకాపల్లి జిల్లా కన్వీనర్ జక్కువ వెంకట గోపీనాథ రావు పట్నాయక్ ఆదివారం కలసి మద్దతు తెలియజేసారు. శిష్ట కరణ కులానికి బీసీ డీ తేవడానికి కీర్తి శేషులు వై ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కృషి చేసిన రామకృష్ణకి రాబోయే ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# నర్సీపట్నంలోప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

**క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ చేపట్టిన సిబ్బంది**




నర్సీపట్నం, మార్చి 24, మేజర్ న్యూస్ : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నర్సీపట్నంలో టీబీ యూనిట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధికారి డాక్టర్ ఎం ఎస్ వి బాలాజీ , డిఎల్ఎటిఓ ఆఫీసర్ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. ప్రపంచ టి బి దినోత్సవంలో భాగంగా నర్సీపట్నం పరిసర ప్రాంతాలైన బలిఘట్టం, బొడ్డేపల్లి యుపిహెచ్‌సిల పరిధిలోను, బుచ్చెంపేట, చీడిగుమ్మల, నాతవరం, వేములపూడి, గునిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ ప్రపంచ టిబి దినోత్సవ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. టీబీని ఓడించండి, దేశాన్ని గెలిపించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో క్షయ వ్యాధి లక్షణాలను, దాని నివారణ మార్గాలను ప్రజలకు వివరించారు. 1882 మార్చి 24న జర్మనీ దేశస్తులైన రాబర్ట్ కోచ్ మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసెస్ అనే క్రిమిద్వారా టీబీ వ్యాపిస్తుందని కనుగొనడం జరిగిందని వైద్యురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.2వ పౌర్ణమి ఆదివారంనగర సంకీర్తన, గోపూజ, ప్రదక్షిణలు, అమ్మవారి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నవకలశ స్నపనము, కార్యక్రమము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదములు ఘనంగావనిర్వహించారు. ప్రవచనాలు, దుర్గారావు బృందంచే ఎమ్.ఎస్ రామారావు సుందరాకాండ పారాయణం భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం వైసీపీలో 100 కుటుంబాలు చేరిక

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గణేష్**



నర్సీపట్నం, మార్చి 24, మేజర్ న్యూస్ : నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి, మాకవరపాలెం మండలంలోని కొత్తపాలెం గ్రామాల నుండి సుమారు 100 కుటుంబాలు వైయస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని మరిన్ని గ్రామాల నుండి వైఎస్ఆర్ పార్టీలో చేరడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారన్నారు. ఇప్పటికే మాకు సమాచారం ఇచ్చారన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత 60 హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. డ్వాక్రా రుణాలు, ఇంటికో ఉద్యోగం, 2వేల నిరుద్యోగ భృతి, ప్రతి నియోజకవర్గంలో వృద్ధాశ్రమాలు, పేదలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, 20 రూపాయలకే ఇంటింటికి 20 లీటర్ల మంచినీరు, విద్యార్థులకు సైకిళ్ళు, తదితర ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఈ విషయాలను రేపటి నుంచి ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, మాకవరపాలెం మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు

# తుమ్మపాలలో వైసీపీకి షాక్

**భారీగా జనసేనలోకి చేరినయువత**



అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం తుమ్మపాలలో వైసీపీకు భారీ షాక్ తగిలింది. మేజర్ పంచాయతీ తుమ్మపాలకు చెందిన సుమారు 200 మంది యువకులు ఆదివారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. యువ నాయకుడు బొడ్డపాటి రామ్ కుమార్ ఆధ్వర్యంలో వీరంతా మాజీ మంత్రి, అనకాపల్లి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. వీరికి రామకృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి పనిచేయాలని, పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయకత్వంలో జనసేన పార్టీ అనకాపల్లిలో గెలవడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో యువత జనసేనలో చేరడం, అండగా నిలవడం హర్షణీయమన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల నుండి వస్తున్న స్పందన రాబోయే మార్పులకు సంకేతమన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి బాబి, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పంతాలు వీడీ... కలిసి పని చేద్దాం



దేవరాపల్లి, మేజర్ న్యూస్ :మాడుగుల నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా పంతాలు వీడనాడి రండి.. కలిసి పని చేద్దాం అంటూ మాడుగల నియోజకవర్గం తెదేపా అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎం.అలమండ గ్రామంలో మాజీ జెడ్పిటిసి పోతల పాత్రునాయుడు కలంలో జరిగిన తెదేపా మండల సమావేశంలో పైలా మాట్లాడుతూ.. త్వరలోనే అందరి నాయకులను కలిసి, అందరం కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీ బలోపేతం చేసి, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాడుగుల కోటపై తెదేపా జెండా ఎగురవేసేలా ప్రతి కార్యకర్త సైనికుడు వలే పనిచేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, చల్లా నానాజీ, కర్రి నాయుడు, పెద్దాడ వెంకటరమణ, కొమారా బాబురావు, బొడ్డు జగదీష్, రెడ్డి బలరాం, నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్ప, కడియం నాగేశ్వరరావు, గొర్లె గోవింద, తదితర పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సూర్య 17వ శ్రీకాకుళం

## విద్యార్థులు, చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

### - ఎల్ వి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రసాదరావు




**నరసన్నపేట, మార్చి 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్  విద్యార్థిని విద్యార్థులు గత వారం రోజులుగా సత్యవరం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ఎన్ఎస్ఎస్ సేవా శిక్షణ శిబిరాన్ని ఆదివారం ముగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో కూడా ముందుండాలని, సామాజిక స్పృహతో నిర్వహించే కార్యక్రమాలు సామాజిక అభివృద్ధికి, వ్యక్తి వికాసానికి దోహదపడతాయని, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తోటి విద్యార్థులకు సేవా కార్యక్రమాలను వివరించి సామాజిక సేవ పట్ల అవగాహన కలిగించాలని అన్నారు. సత్యవరం గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు వారం రోజులపాటు నిర్వహించిన సేవా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని చక్కగా నిర్వహించారని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం పి.ఓ పాగోటి మోహనరావు విద్యార్థుల సేవాభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడప గడపకు సూపర్ సిక్స్ పథకాలతో ఎన్నికల ప్రచారం

### మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**సారవకోట, మార్చి 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం లోనిన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా సారవకోట మండలం,అంగురు అడ్డపనస గ్రామంలో గడప - గడపకు సూపర్ సిక్స్ పథకాల వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించి, వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరిన సుమారు 10 కుటుంబను పార్టీ కండువా వేశి ఆహ్వానించిన ఉమ్మడి టీడీపీ అభ్యర్థి  బగ్గు రమణమూర్తి  మరియు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పట్ట ఉమామహేశ్వర్, సర్పంచ్ ప్రతినిధి చీడి వెంకటరమణ, సాదు చిన్నికృష్ణం నాయుడు సురవరపు తిరుపతి  మండల, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గున్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీపై రెండు రోజుల్లో నిర్ణయం

### : గుండ లక్ష్మీదేవి



**శ్రీకాకుళం, మార్చి 24, మేజర్‌న్యూస్:** పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు  విజన్ గల నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇంకా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పరుగులు తీస్తారు అన్న విషయంలో మనకు ఎటువంటి సందేహాలు లేవు అందుకే గతంలో స్వర్గీయ ఎన్టీ రామారావు నుంచి ప్రస్తుతం ఆయన నాయకత్వంలో గత 40 సంవత్సరాల పైచిలుక నుంచి క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలు మనం అందరం కలిసికట్టుగా చేపడుతూ పార్టీ నిర్మాణంలో భాగస్వాములము అయ్యామని గుండ దంపతులు తెలియజేశారు. చాలామంది మనపై సుదీర్ఘ రాజకీయాల్లో ఉన్నప్పటికీ అవినీతి మరకలు లేని విధంగా వ్యవహరించాము అంటే పార్టీ గొడుగులో ఆర్థిక ప్రయోజనం కోసం గాని, వ్యక్తిగత ఎజెండాల కోసం గాని లేకుండా గడిపాము అన్నది స్పష్టం. అదే మన అందరి బలం ఇదే మనకు మన అధినేతకు, పార్టీకి బంధం. మన నియోజకవర్గానికి సంబంధించి ఇన్చార్జిగా నియమించిన మాజీ శాసన సభ్యురాలు లక్ష్మీదేవి నాయకత్వంలో పార్టీ ఆశయాలను ప్రతిబింబించే విధంగా క్రమశిక్షణతో గత ఐదు సంవత్సరాలు నడుచుకున్నాము. అయితే గత రెండు సంవత్సరాల నుంచి మాకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు సహకారం ఉంది అని చెప్పుకుంటూ పార్టీలో కొందరు మనందరిపై తిరుగుబాటు చర్యలు చేయడం ప్రజలందరికీ తెలుసు ఇది దాయలేని నిజం. ఇంఛార్జి గా లక్ష్మీదేవి గారు ఈ విషయంలో పరిస్థితులు చక్కదిద్దమని అనేకమార్లు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా, మనందరికీ ఆశా భంగం గానే మిగిల్చారు. అయితే ప్రస్తుతం లక్ష్మీదేవి గారికి పార్టీ టికెట్ ఇవ్వనంత మాత్రాన మీరు నిర్దేశించిన విధానాల్లో లక్ష్మీదేవి  వెనుక పడ్డారు అందుకే మరోక వ్యక్తికి అభ్యర్థిగా ఇస్తే మాకు ఆశాభంగం లేదు గాని నియోజకవర్గంలో పార్టీని రెండు గ్రూపులుగా విడదీసినటువంటి నాయకుడిపై క్రమశిక్షణ చర్యలు లేకుండా బహుమతులుగా ఈ రకంగా ఇవ్వడం తీవ్ర నిరాశకు గురవుతున్నాము. ఈ విషయంలో మేము ఏ చర్య తీసుకోలేకుండా పోయే సందర్భంలో పార్టీ అధినాయకత్వం కలుగజేసుకుని ప్రత్యున్మయ ఆలోచన చేయాలని, ఇదే విషయాన్ని మేము అందరం దపా , దపా లుగా తెలియజేస్తున్నాము. అయితే మేము ఏనాడు కూడా ఆసయం కోసమే పనిచేసామే తప్ప, ఎవరి మీద ప్రతీకారం తీర్చుకోవడానికి పనిచేయలేదని అటువంటి సందర్భంలో మా పట్ల ఉన్న అభిమానంతో మీరంతా మమ్మల్ని ఇండిపెండెంట్ గా పోటీ చేయమని చెబుతున్న సందర్భంలో గతంలో మా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు మీ అందరి సహకారంతో దాటే విధంగానే, ఈసారి కూడా ఈ పరిస్థితుల నుంచి మనమందరం దాటడానికి ఇంకా లోతుగా అధ్యయనం చేసి రానున్న ఒకటి రెండు రోజుల్లో కార్యచరణ మీ దృష్టికి తీసుకు వస్తాం అని తెలియజేస్తున్నాము.

## దాసన్నను గెలిపించుకోవడానికి మేం సిద్ధం

### - మద్దతు ప్రకటించిన పచోరి కాలనీ మహిళలు
### - పలువురు టిడిపి సానుభూతిపరులు వైసీపీలో చేరిక



**నరసన్నపేట, మార్చి 24, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో దాసన్నను గెలిపించుకోవడానికి పచోరి కాలనీ మహిళలు అందరం సిద్ధంగా ఉన్నామని, అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఆదివారం మబగాం గ్రామంలో డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కలిసి మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మా పచోరీ కాలనీలో జరిగాయని, ఇల్లు పట్టాలు పొందామని, జగనన్న పాలనలో మాకు మేలు జరిగిందని మాకు మంచి చేసిన జగనన్నను దాసన్నను మళ్లీ గెలిపించుకుంటామని వీరు స్పష్టం చేశారు. దాసన్న మెజార్టీయే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు , యువకులు పాల్గొన్నారు.

**వైసీపీ లో చేరిన టిడిపి సానుభూతిపరులు**

ఈ సందర్భంగా పచోరి కాలనీలోని పలువురు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు వైసీపీలో చేరారు. వీరిని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదర పూర్వంగా ఆహ్వానించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కు ఆకర్షితులమై ఈ పార్టీలో చేరుకున్నట్లు వీరు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు దండి జయప్రకాష్, దంత సుధ, కరపాటి ఈశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం నుండి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా

### - అధిష్టానం ఎంపిక పై పునరాలోచన చేయక పోతే పోటీ తప్పదు
### - స్పష్టం చేసిన మాజీ ఎమ్మెల్యే కలమట



**కొత్తూరు, మార్చి 24, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ అభిమానుల మధ్య ప్రకటించారు .కొత్తూరు  మండలం నివగాం గ్రామంలో ఆదివారం నిర్వహించిన  నియోజక వర్గ స్థాయి కలమట అభిమానుల ఆత్మీయ సమావేశం లో ఆయన ప్రకటించారు .మామిడి టిక్కెట్ ప్రకటించిన విషయం అధిష్టానం పునరాలోచన చేసి అభ్యర్థి మార్పు చేయక పోతే ఇండిపెండెంట్ గా మీ అభిమానం పోటీ తప్పదు అన్నారు. అధిష్టానం ఒక 420 టిక్కెట్ ఇచ్చి పాతపట్నం ప్రజలను రద్దడం సరికాదన్నారు. అబ్బాయి ఇంట్లో కూర్చుండ పెట్టడానికి బాబాయి వేసిన పెద్ద ప్లాన్ అని , అందులో గుండ ,కలమట కుటుంబాలను జిల్లా తెలుగు దేశం పార్టీ వాడుకొని మమ్మల్ని పావులు వాడుకొన్నార ని ఆయన అన్నారు.అబ్బాయి గెలిస్తే కేంద్రంలో మంత్రి పదవి వస్తే బాబాయి మంత్రి పదవికి ఎసరు వస్తుందన్న ఆలోచన తొలి సీనియర్ కాపు నాయకులు బలి చేశారని ఆరోపించారు .ఉత్తరాంధ్ర తూర్పు కాపు సామాజిక నాయకులు అంటే పార్టీకి అంత చిన్న చూపు ఎందుకు అన్నారు. పార్టీ కోసం కృషి చేసిన నాయకులకు గౌరవం ఇవ్వడం లో పార్టీ పెద్ద తప్పు చేసింది. నియోజకవర్గంలో పరిచయం లేని ఒక వ్యక్తికి టిక్కెట్ ను పార్టీ ఇచ్చింది. అత్యధిక మంది కార్యకర్తలు నాయకులు ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని నిర్ణయించారు. ఐతే అధిష్టానం వారం రోజుల్లో నిర్ణయాన్ని మార్పు చేయక పోతే ఇండిపెండెంట్ పోటీ తప్పదు అని ఆయన ప్రకటించారు.

# క్షయ వ్యాధి రహిత జిల్లా యే లక్ష్యం

### డి ఎం హెచ్ ఓ జగన్నాథరావు

**పార్వతీపురం, మార్చి 24, మేజర్‌న్యూస్:** క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వైద్యాధికారులు సిబ్బంది ముందుకు పోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి బి జగన్నాధ రావు పిలుపునిచ్చారు. జాతీయ టీబీ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ఎన్జీవో హెూం లో వైద్య సిబ్బంది అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అని వ్యాధిగ్రస్తులు దక్కిన తమ్మిన నోటి తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాధి వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. అందుకు వ్యాధిగ్రస్తులకు దూరాన్ని పాటించాలని ఆరు నెలల పాటు సక్రమంగా నిర్దేశిత మందులు క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నివారించవచ్చని అన్నారు. ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేపడుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు బేషజాలు లేకుండా వ్యాధిన బారిన పడిన అందరూ పరీక్షలు చేసుకుని ఆరోగ్య ఉపయోగా లబ్ధి పొందాలని సూచించారు. జిల్లాలో 43 మైక్రోస్కోప్ సెంటర్లు ఏడు టీబీ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గత ఏడాది 98.3 శాతం




రోగులను వ్యాధిని బారిన నుండి నివారించినట్లు స్పష్టం చేశారు. జిల్లా పౌర సంబంధాల సమాచార శాఖ అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యాధి నివారణకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందితోపాటు అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యశాఖ అధికారి శివశంకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్, చాతి వైద్య నిపుణులు నల్ల దుర్గాప్రసాద్, డియల్ ఏ టి ఓ డాక్టర్ తిరుమల ప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై వివేక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీ..! నిబద్ధతే ఆభరణాలుగా..!

### - పదహారణాల గిరిజన తత్వం
### - గ్రూపులు లేని నాయకత్వ లక్షణం కలిసొచ్చేనా..!
### - రాజన్న దొర గెలుపు నల్లేరుపై నడక మాదిరి

**సాలూరు, మార్చి 24, మేజర్‌న్యూస్:** నాలుగు సార్లు ఎమ్మెల్యే ఒకసారి మంత్రి పదవితో పాటు ఉపముఖ్యమంత్రి కిరీటం అలంకరించిన ఆయన జమానాలో అక్రమార్జన, ఆరోపణలు ఇతరత్రా అవినీతి మరక ఆయన దరిదాపుల్లో అంట కాగలేదు. అధికార పార్టీలోనే కాకుండా విపక్ష పార్టీల లో సైతం ఆయన పట్ల తమపర బేధాలు లేకుండా అత్యధిక శాతవర్గాలు సానుకూల దృక్పథంతో ఉంటున్నాయి అంటే పరిస్థితి ఇట్టే అర్థం అవుతుంది. ఆధ్యాత్మిక చింతన, నిత్యం దైవభక్తి, రాజకీయాల పట్ల చిత్తశుద్ధి ఒకింత ఆయన సుదీర్ఘ ప్రశాంత రాజకీయ జీవితానికి మొదటి మెట్టుగా నిలుస్తాయి అని అనడంలో సందేహం లేదు. వాటి ప్రభావం మూలంగా తనకున్న నిబద్ధతను మరింత పెంచింది అనడానికి ఒక కారణంగా చెప్పొచ్చు. ముక్కుసూటి మనస్తత్వం ఉన్నది ఉన్నట్టు కుండబద్దలు కొట్టే తత్వం ఇంతవరకు ఆయన్ని నియోజకవర్గంలో పాటు పార్టీలో అజాతశత్రువుగా నిలుపుతున్నాయి అంటే అతిశయోక్తి కాదు. అదే సాలూరు నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర నైజం.ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం మైదాన ప్రాంత ప్రజలను సైతం ఆకట్టుకొని చిరకాల ఎమ్మెల్యేగా కొనసాగేందుకు ఉపకరిస్తుందని సాలూరు మున్సిపల్ ప్రజలు అంటుండడం ఆసక్తి కరం. సాలూరు నియోజకవర్గం లో ఒకవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అమల్లోకి తీసుకు వస్తున్న సంక్షేమ పథకాలు అమ్మబడి, విద్యాదీవెన, జగనన్న చేయూత రైతు భరోసా పింఛన్లు విద్యా వైద్య



రంగాలలో నాడు నేడు కార్యక్రమాలు తోపాటు వేల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు రాజన్న దొరకు కలిసి వచ్చే అంశంగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తన ప్రచారాలలో కూడా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం మరో మారు సీఎంగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి వక్కాణించటం నియోజకవర్గంలో పార్టీని పరుగులు తీపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పేదలకు టీడ్కో గృహాల అప్పగింత, నిరుపేద గిరిజన విద్యార్థుల విద్య వైభవ సమాహారం అయినా ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణం మారుమూల గ్రామాలకు సైతం రోడ్ల నిర్మాణం చేపట్టడం వైద్యరంగ అభివృద్ధికి వివిధ పిహెచ్సిల అభివృద్ధితోపాటు అప్ గ్రేడ్ చేయడం విలేజ్ హెల్త్ క్లినిక్ ల అందుబాటు తదితర అంశాలు రానున్న ఎన్నికల్లో రాజన్న దొరకు అనుకూలించే పరిస్థితులను స్పష్టం చేస్తున్నాయి మరి ఎన్నికలవేళ వాటర్ నాడి ఏ మేరకు ఆయన విజయానికి దోహదపడుతుందో వేచి చూడాల్సిందే.

17 సూర్య

# పార్వతీపురం

## కొత్తవలసలో వైఎస్ఆర్సిపిలో భారీగా చేరిక

### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జోగారావు



**పార్వతిపురం, మార్చి 24, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీధి విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధికి మరీ ఇంత ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్ని వర్గాల ప్రజల పట్ల చూపిస్తున్న ఆదరణ చేస్తున్న సేవలకు మెచ్చి పార్వతిపురం పట్టణంలోని 6 7 8 వార్డులకు చెందిన అధిక సంఖ్య ద్వితీయ శ్రేణి నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే అలజంగి జోగారావు నేతృత్వంలో పార్టీ నాయకత్వం అందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా స్వాగతించింది. ముందస్తుగా చేరికలు జరుగుతాయి అన్న సమాచారంతో పట్టణ నలుమూలల నుండి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కొత్తవలస చేరుకొని ఆనంద సంబరాలను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్య దక్షత పరిపాలన తత్వాన్ని మిర్చి తనను ఆశీర్వదించి పార్టీలోకి వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పించబడు తుందని ఇటువంటి మొహమాటలు లేకుండా పార్టీ అభివృద్ధికి రానున్న ఎన్ని కల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపించడానికి తమ సాయి శక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ సీపీలో వ్యక్తి భావ స్వేచ్ఛ సంపూర్ణంగా ఉంటుందని రానున్న ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు క్షేత్రస్థాయిలో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి పేద ప్రజల పట్ల చూపిస్తున్న ఆదరణ సంక్షేమ పథకాలు అమలతో పాటు వాలంటరీ వ్యవస్థ సచివాలయాల అందుబాటు తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్నామని అలాగే మరింత ముఖ్యంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను పాల్పంచుకొని సదా సేవలందించడానికి స్లాగనీయమని ఆక్రమంలోనే ఎమ్మెల్యే తీరును మెచ్చి పార్టీ పట్ల ఆకర్షితులమై మరోమారు ఎమ్మెల్యే అలజంగి జోగారావును గెలిపించుకునే దిశగా కంకణ బద్ధులమై ఉంటామని హర్షతి రేఖల మధ్య ముక్తకంఠంతో వ్యక్తం చేయడం కనిపించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ వివిధ వార్డులకు చెందిన అధికార పార్టీ కౌన్సిలర్లు నాయకులు ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపక్షం జిల్లా నూతన అధ్యక్షునిగా చుక్క భాస్కరరావు

**పార్వతీపురం, మార్చి 24, మేజర్‌న్యూస్:** ధర్మపక్షం వ్యవస్థాపక కన్వీనర్ డి పారినాయుడు నేతృత్వంలో ఆదివారం ఉదయం పట్టణంలోని భాస్కర్ గ్రాండ్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణానికి చెందిన పెద్దలు పెంటపాటి సూర్యారావు, చుక్క భాస్కరరావు, మేడిశెట్టి ఈశ్వరరావు, మరిచర్ల లక్ష్మణరావు, చదువుల శ్రీనివాసరావు, గెంబలి శ్రీరామ చంద్ర మూర్తి (చెన్ను) తదితరులు సభ్యులుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అనంతరం వారందరికీ ప్రమాణ పత్రాలు అందజేయడం జరిగింది. తదుపరి జిల్లా అధ్యక్ష పదవికి భాస్కర్ విద్యాసంస్థల అధినేత చుక్క భాస్కరరావును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిత్వం మనస్తత్వం పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎన్నికలు జరుగుతున్న వేళ రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు సంపూర్ణ మద్యపాన నిషేధానికి కట్టుబడి ఉండేలా వారి వారి ఎజెండాలో అంశాన్ని ఉంచాలని సిటిజన్ చార్టర్ ను పునరుద్ధరించి సకాలంలో పౌర సేవలు అందించే విధంగా అవినీతి రహిత సమాజ స్థాపనకు కట్టుబడి ఉండాలని



నిర్ణయించుకున్నారు. ధర్మపక్షం సభ్యులందరికీ ఉచిత న్యాయ సలహా అందేలా లీగల్ సెలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. లీగల్ సెల్లో సభ్యులుగా అడ్వకేట్ టీ జోగారావు, కే బాపూజీ నాయుడు ఎంపిక చేశారు.

# గరుగుబిల్లిలో మ్రాను కొమ్మల ఆదివారం

### రెవరెండ్ ఫాదర్ జ్ఞానప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రములోని చర్చిలో మట్టల ఆదివారం కార్యక్ర మమును ఘనంగా నిర్వహించారు. మట్టల ఆదివారమును పురస్క రించుకుని ఈత రెమ్మలు చేతిలో పట్టుకుని ఏసు క్రీస్తు గీతాలు ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో రావుపల్లి, గొట్టివలస, ఉల్లిభద, తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొని ఆయా వీదుల్లో ర్యాలీగా వెళుతూ ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమం రెవరెండ్ ఫాదర్ జ్ఞానప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అరసాడ రాజు, దేవాతి అర్లప్ప, గంట చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ పంచాయతన క్షేత్ర శంకుస్థాపన మహోత్సవం

## - కన్నుల పండుగగా దశరథ తనయుల కళ్యాణం
## - శ్రీరామ నామంతో పులకించిన భక్త జనం

**చోడవరం, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండలంలోని దుడ్డుపాలెం గ్రామ శివారు నారాయణాద్రి శిఖరమున శ్రీరామ పంచాయతన దివ్య క్షేత్రం శంకుస్థాపన మహోత్సవం ఆదివారం అత్యంత భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ పంచాయతన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ముక్కు శివ సూర్య ప్రసాదరావు, లక్ష్మీ వసంత దంపతులు, దుడ్డుపాలెం శ్రీ సీతారామాంజనేయ సేవ కమిటీ, సర్పంచ్ కూర్మదాసు మాలిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో మరి ఎక్కడ లేని విధంగా దశరథ మహారాజు తనయులు, కోడళ్ళు ఒకే చోట ఈ దివ్య క్షేత్రంలో కొలువు తీరనున్నారు. సుమారు 15 కోట్ల రూపాయలతో ఈ క్షేత్రం నిర్మాణం చేపట్టనున్నారు. ఉదయం 9 గంటల 43 నిమిషాలకు ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని వేదవ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అయోధ్యలోని బాలరాముడు విగ్రహ చైతన్యానికి హేతువైన యంత్రానికి, ఆరు కో





ట్ల జపం చేసి ఆ మంత్రాన్ని యంత్రంలో నిక్షిప్తం చేసి, కోటాను కోట్లలో శ్రీరామనామ జపం చేసిన, హనుమ ఉపాసకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అన్నదానం చిదంబర శాస్త్రి పర్యవేక్షణలో శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం పాల్గొన శుద్ధ చతుర్దశి, తత్కాల్ పౌర్ణమి, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల 33 నిమిషాలకు దశరథ తనయులు, కోడళ్ళు అయినా సీతారామ, ఊర్మిళ లక్ష్మణ, మాండవి భరత, శృత కీర్తి శత్రుఘ్నల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండగగా నిర్వహించారు. ఎప్పుడు, ఎక్కడ లేని విధంగా నలుగురు అన్నదమ్ముల కళ్యాణ మహోత్సవం చూసిన భక్తులు పులకించి పోయారు. ఒక్కసారిగా నారాయణాద్రి శిఖరం శ్రీరామ నామంతో మారుమోగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు శ్రీరామ దర్శనాన్ని కల్పించి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి సుమారు నాలుగువేల మంది భక్తులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

**లక్కవరపుకోట, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండలం లోని ఖాసాపేట శివారు పోతల వాని పాలెం గ్రామానికి చెందిన పోతల త్రినాద అనే వ్యక్తి ఈ నెల 11 రోజుల క్రితం మరణించడం జరిగింది ఈ వార్త తెలుసుకున్న అతనితో కలిసి ఎల్ కోట జడ్పీ హై స్కూల్ లో పదవతరగతి వరకు చదువుకున్నపూర్వ విద్యార్థులు మరణించిన త్రినాధ కుటుంబం పరిస్థితి తెలుసుకుని వెంటనే స్పందించి అప్పటి స్కూల్ ఎస్ పీ ఎల్ బండ గోవిందరావు అద్వర్యంలో 50 వేలు సేకరించి ఆదివారం మిత్రులు అందరూ కలిసి త్రినాథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అలాగే మృతిని భార్యకు నగదు ను అందజేసి ఆ కుటుంబానికి అండగా వుంటామని భరోసా ఇచ్చారు ఈ సహాయ సేకరణలో 96-97 బ్యాచ్ నుంచి 40 వేలు 97-98 బ్యాచ్ వాళ్ళు 10 వేలు మొత్తంగా 50 వేలు కలిపి సేకరించడం జరిగింది అని గోవిందరావు తెలిపారు ఈ కార్యక్రమం లో దొడ్డి జగదీశ్ కొండేటి ఫణి కుమార్ కాటపల్లి రాంప్రసాద్ కొటాన ఎర్నాయుడు బొజంకి సూర్యనారాయణ గోవింద రావు పాల్గొన్నారు విరాలాలు అందించిన వారిలో పెంటపల్లి వెంకటరావు 5 వేలు గుమ్మడి సత్యన్నారాయణ 4 వేలు ఇవ్వగా మిగిలిన మిత్రులు వేయి రెండు వేలు 5 వందలు చప్పున అందజేశారు అని తెలిపారు.

# వారం రోజుల్లో భవిష్యత్తు పై నిర్ణయం వెల్లడి

## బహిష్కృత నేత లోతుగెడ్డ

**కొత్తూరు, మార్చి 24, మేజర్‌న్యూస్:** వారం రోజుల్లో భవిష్యత్ నిర్ణయం తీసుకొంటామని కొత్తూరు మండలం లో ఆదివారం నిర్వహించిన సమావేశం బహిష్కృత వైసీపీ నేత లోతుగెడ్డ తులసీ ప్రసాదరావు వెల్లడించా రు. వైసీఎ అధిష్టానం తీవ్రం అన్యాయం చేసిందని ఆయన అన్నారు. కొత్తూరు మండలం లో గల యంపిటిసి లు సర్పంచ్ లు పార్టీ కార్యకర్తలు తో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అధిష్టానం మనకు టిక్కెట్ ఇవ్వకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నామని ఆరోపణలు తో ఏక పక్షం తో సస్పెండ్ చేయడం సమావేశం తీవ్రంగా ఖండించింది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వేరే పార్టీకి మద్దత్తు ఇస్తామా, ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామా అని సమావేశానికి హాజరైన నేతలు కార్యకర్తల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ఐతే మీనిర్ణయానికి కట్టుబడి ఉంటామని



సమావేశంలో వెల్లడించారు. సి యం ఓ ఆఫిస్ నుండి, మంత్రులు సీదిరి అప్పలరాజు, బొత్ససత్తిబాబు ఫోన్ చేశారని, సస్పెండ్ ఎత్తి వేస్తామని భవిష్యత్తు లో పార్టీ లో అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన సంగతి సమావేశంలో లోతుగెడ్డ వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యే శాంతి మద్దత్తు ఇచ్చే ప్రసక్తి లేదని సమావేశం లో వెల్లడించారు. నియోజకవర్గం లో రాజకీయ పరిస్థితి ఒక వారం రోజులు పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది.

# కొత్తూరు మండలంలో కలమట అనుచరులను కలసిన మామిడి

## దేశం పార్టీ గుర్తుకే మద్దత్తు ఇస్తామని చెప్పిన నేతలు

**కొత్తూరు, మార్చి 24, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం కలమట పాతపట్నం టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించిన నేపథ్యం లో దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు కొత్తూరు మండలం లో మాజీ ఎమ్మెల్యే కలమట అనుచరులను కలసి తన విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడి నేరుగా మాతల కలమట వెంకటరమణ ఇంటికి తన అనుచరులు తో గోవిందరావు వెళ్లగా ఇంటి ముందున్న కలమట సాగర్ జ్యోక్యం చేసుకొని పార్టీ మాకు మోసం చేసింది, ఆయనతో కలవడానికి వీల్లేదని చెప్పడం తో మామిడి వెనుతిరిగి వెళ్లిపోయారు. గోవిందరావు తన అనుచరులు తో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ముఖ్య అనుచరుడైన మాజీ వైస్ యం పిపి సీనియర్ దేశం నేత ఆగతముడి బైరాగి నాయుడు ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశారు. మర్యాదపూర్వకం గా కలసిన సందర్భంగా



బైరాగి నాయుడ్ని దుస్సాలువతో కప్పి మామిడి సన్మానించారు. తనకు టిక్కెట్ ఇచ్చారని మీరు మద్దత్తు ఇవ్వాలని కోరగా పార్టీ సింబల్ కు మద్దత్తు ఇస్తామన్నారు. అంతకు ముందు మదనాపురం మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు ఇంటికి వెళ్లి కలిశారు. గ్రామస్తులు తో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకొంటామని వెల్లడించారు.

## క్రికెట్ టోర్నమెంట్

# విజేతగా జాలంపల్లి టీమ్



**మాడుగుల, మార్చి 24, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం సాగర్ గ్రామంలో మోదకొండ సందర్భంగా మాడుగుల నియోజవర్గం బుచ్చియ్యపేట, రావికమతంతో పాటు ఆరు మండలాలుమండలకు సంబంధించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సాగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 9వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఈ క్రికెట్ టోర్నమెంట్ జరిగాయి ఈ టోర్నమెంట్లో సుమారుగా 36 టీంలు పాల్గన్నాయి. ఆదివారం జరిగే ఫైనల్ లో సాగరం జాలంపల్లి తలపడ్డాయి. దీంతో ఫైనల్లో విజేతగా జాలంపల్లి టీం నిలిచింది. విజేతగా మొదటి బహుమతిగా జాలంపల్లికి 20 వేల రూపాయలు క్యాష్ అవార్డు ఇచ్చారు. రెండో బహుమతి గారు 15000 సాగరం మూడో బహుమతిగా రావికమతం 10000అందుకున్నారు. ఈ బహుమతులు సాగర యూత్ ఆధ్వర్యంలో టోర్నమెంటు జరగడం జరిగిందని యూత్ సభ్యులు తెలిపారు. జాలంపల్లి టీంకు జాలం పల్లి గ్రామ పెద్దలు మండల యాదవ సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పల్లా శ్రీనివాసరావు, నమ్మి బాలరాజు, పలువురు గ్రామ పెద్దలు అభినందించారు.

## సత్యసాయి నగర్‌లో

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

## భారీ అన్నదాన కార్యక్రమం



**శ్రీకాకుళం, మార్చి 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని బలగ, సత్య సాయి నగర్ శ్రీ లలితా దేవి సమేత శివకామేశ్వర స్వామి, మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉప దేవాలయాల ప్రతిష్ట మహోత్సవాన్ని అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో ఆగమ శాస్త్ర నియమాలు అనుసరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య నమస్కారాలు, యజ్ఞ హోమాలు పూజ క్రతువులు, సాయంత్ర సమయాల్లో సువాసినిలచే లలితా దేవి సహస్ర కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారంపూజా కార్యక్రమాలు, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు పూర్తయిన సందర్భముగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## తెర్లాంలో నాగదేవతకు సామూహిక దీపారాధన

**తెర్లాం, మార్చి 24, మేజర్ న్యూస్:** స్థానిక పంచ ముఖీస్వర క్వాలనీలో ఆదివారం సాయం త్రం నాగదేవత గుడిలో మహిళలు సామూహిక దీపారాధన చేశారు. ఫాల్గుణ మాసంలో వచ్చే పున్న మి రోజున సమీపంలో వున్న ఎ ఆలయంలో హారతి నీరాజనాలు ఇస్తే కుటుంబం సకల సోభాగ్యా లతో విలసిల్లాడుతారని నమ్మకంతో మహిళలు నాగదేవత కు నీరాజనాలు అం దించారు. అదేవిధంగా హోలీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. తొలి రోజున జరుపుకునేందుకు మహిళలు సామూహిక దీపారాధన చేశారు.



# జగన్నాధపురంలో టిడిపి నుండి వైసీపీలోకి

## ఆహ్వానించిన సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ



**నరసన్నపేట, మార్చి 24, మేజర్‌న్యూస్:** జగనన్న అభివృద్ధి సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీ పార్టీలో చేరామని స్పష్టంచేసిన టిడిపి మద్దతు దారులు నరసన్నపేట మేజర్ పంచాయతీ జగన్నాధపురం వీధిలో పట్టా శ్రీను, తమడాన తవితయ్య, పసుపు రెడ్డి మురళి, ధర్మాన గోవింద తోపాటు 10 మంది తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఆదివారం సాయంత్రం వైసీపీ పార్టీలో చేరారు. వీరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మ ప్రియ పార్టీ కండువాలు వేసి సాధారణ పూర్వకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పాలనకు ఆకర్షితులమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వీరు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాగోటి జయలక్ష్మి రాజారావు , పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయి ప్రసాద్, కళింగ కోమటి జిల్లా అధ్యక్షులు తంగుడు జోగారావు, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు మెంబర్ తమడాన బాలకృష్ణ, తాండ్రంకి కృష్ణారావు, పసుపు రెడ్డి సూరి, శ్రీను తో పాటు స్థానిక , మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రచయితలతో వర్క్ షాప్

## పక్కి రవీంద్రనాథ్ తదితరుల ఆధ్వర్యంలో రచయితల వర్క్ షాప్



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** పర్యావరణ మరియు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయం చేయా లన్న సందేశాన్ని పిల్లల ద్వారా తల్లిదండ్రులకు పంపిం చాలని జట్టు సంస్థ చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో డి పారినాయుడు ఆధ్వర్యంలో స్థానికంగా వున్న ప్రముఖ రచయితలతో వర్కు షాపులను నిర్వహిస్తూ చిన్న పిల్లలు కూడా పాడుకునేలా అనేక అబినయ గీతాలను రూపొందించారు. ఇప్పటికే వీటిని వాచకాలుగా ముద్రించిన జట్టుసంస్థ ప్రస్తుతం వాటిని పాఠశాల విద్యార్ధుల ద్వారా పాడించి వాటిని రికార్డింగ్ చేసే కార్యక్రమానికి శ్రీకా రం చుట్టింది. ఈమేరకు ఆదివారం నాడు ప్రారంభ మైన ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థుల కోసం సుస్వర గేయ సంపద కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి పారినాయుడు, కన్సల్టెంట్ టి శివాజీ కవి, రచయిత పక్కి రవీంద్రనాధ్ పాల్గొన్నారు. అలాగే ఈపాటలను పాడడం కోసం కొంకడివరం మండల పరిషత్తు ప్రాథమిక కోన్నత పాఠశాల మరియు పార్వ తీపురం కె పి యం పాఠశాలల విద్యార్థినులు దుక్క ధనలక్ష్మి, ఉర్లాపు వర్షిత, దుప్పాడ బిందు ప్రియలను ఎంపికచేశారు. ఈ గీతాలకు సంగీతాన్ని వి సన్యా సిరావు సమకూర్చగా కీబోర్డ్ సహకారాన్ని డి రమేష్ నాయుడు అందించారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఇష్టం

## - ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర
## - రామ మందిరం పున:ప్రతిష్ట మహొత్సవాల్లో పూజలు నిర్వ హించిన ఉపముఖ్యమంత్రి



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** మనిషికి నిజమైన ఆనందం భగవంతుని వద్ద దొరుకుతుందని... అదే విధముగా ఆధ్యాత్మిక కార్య క్రమాలలో పాల్గొనడం తనకు ఎంతో ఇష్టమని ఈమేరకు రావు పల్లిలో జరిగిన శ్రీ సీతారామమందిర పున:ప్రతిష్ట మహొత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ మందిర పున:ప్రతిష్ట మహొత్సవాలు ఆదివారము ముగింపు సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు శంభంగి వెంకట చినప్పనాయు డుతో కలిసి హాజరైన ఉపముఖ్య మంత్రి రాజన్నదొర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మిక చింతనతో ఉండాలని కోరారు. అదేవి ధంగా శ్రీసీతారామ మందిర పున:ప్రతిష్ట మహొత్సవాల సందర్భంగా ప్రముఖ కార్డియాల జిస్టు డాక్టర్ గుల్ల సూర్యప్రకాశరావు, బొబ్బిలి సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు తో పాటు మరో 20 మంది నిష్ణాతు లైన వైద్యులచే వైద్యసేవలు అం దించడం, అవసం^మైన మందు లను అందజే యడం వారి విశాల హృదయానికి అద్దం పడు తుందన్నారు. తనకు వైద్యపరంగా కార్డియాల జిస్టు డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు, బొబ్బిలి సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లు ఆరోగ్యపరంగా తగు సూచనలు , సలహాలు అందిం చారని ఉపము ఖ్యమంత్రి రాజన్న దొర పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుల్ల కాశినా యుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుల్ల అన్నపూర్ణ మ్మ, బోను వాగ్దేవి, గుల్ల శంకరరావు, గుల్ల విద్యాసాగర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసీతారాములశాంతి కళ్యాణం

## కళ్యాణంలో పాల్గొన్న ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సూర్య ప్రకాష్ తదితరులు



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని పెద్ద వీధిలో శ్రీసీతారామమందిర పున:ప్రతిష్ట మహొత్సవ ములు ముగింపు సందర్భముగా ఆదివారం శ్రీ సీతారాముల శాంతి కళ్యాణ మును రిత్వి కులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రాత: కాల మండప అర్చన ఔపాసనాలు, జయాది హెూమాలు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి అదే విధముగా యంత్రస్థాపనలు, దేవతా విగ్రహ స్థాపన శిఖర పూర్ణ కలశ ప్రతిష్ట పూర్ణాహుతి కళావాహనాలు విగ్రహ దర్శన ములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం గ్రామ పురోహి తులు బంకుపల్లి కృష్ణ మూర్తిశర్మ, బంకుపల్లి సూర్యనారాయణ శర్మ (సూర్యం పంతులు) సంపూర్ణ పర్యవేక్షణలో తెలుగు పండితులు, పురాణవాచ స్పతి, పుంభావ సరస్వతి బంకుపల్లి లక్ష్మీనారా యణశర్మ, మహమిడి ప్రసాద్ శర్మ, బంకుపల్లిలలితా సింహాచల గురునాథశర్మ(కిరణ్), అంపోలు సంతోష్ కుమార్ శర్మ తదితరుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల శాంతి కళ్యాణ మును ఘనంగా నిర్వహించా రు. ఈ కళ్యాణ మహొత్సవం లో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాశరావు, మాజీ సర్పంచ్ గుల్ల కాశినా యుడు, గుల్ల అన్నపూర్ణమ్మ, డాక్టర్ గుల్ల రామ్ నరేష్, గుంట్రేడ్డి హరికుమార్, గుల్ల శంకర్రావు, రంభ శరత్ కుమార్, మర్రాపు శంకరరావు, తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై

# అప్రమత్తంగా వుండాలి

## పలు గ్రామాల్లో ఎఫ్ ఎస్ టి బృందం సభ్యులు పరిశీలన



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నం దున గ్రామాల్లో విధిగా ఎన్నికల నియమాలు పాటిం చాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నారు. ఈ మేరకు మండల పరిధి లోని రావుపల్లి , కొత్తపల్లి , గ్రామాలలో ఎన్నికల కోసం ప్రత్యేకంగా నియమించిన బృందం సభ్యులతో కలిసి ఎంపీడీవో సూర్యనారాయణ పర్యటించారు. గ్రామస్థాయి అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, జెండాలు, ఉండకుండా చూసుకోవలసిన బాధ్యత గ్రామస్థాయి అధికా రులపై ఉందన్నారు. ఎన్ని కల కమిషన్ నియమాలు తుచ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఈపరిశీలనలో ఎఫ్ ఎస్ టి అధి కారులు బర్లి గౌరీ శంకర్రావు, గ్రామపంచా యతీ కార్యదర్శి ఆరిక మోహ నరావు, పోలీస్ కాని స్టేబుల్ లు పి ఉమామహేశ్వరరావు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలుని సన్నిధిలో వేలమందికి అన్న సమారాధన



**మెలియాపుట్టి, మా ర్చి 24, మేజర్‌న్యూస్:** చరిత్రలో నిలిచిన వేణు గోపాలస్వామి ఆశీస్సు లతో సోమవారం డోలో యాత్ర ప్రారంభం కాను న్న నేపథ్యంలో ఆదివారం రాత్రి మెలియాపుట్టి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. వేల మందికి అన్నప్రసాదాలు అందించారు. కామ దహన మహొత్సవ కార్యక్రమం సందర్భంగా రాధా గోవిందుల విగ్రహాలను మెలియాపుట్టి పురవీధుల్లో ఊరేగించి రాజవంశీలచే కామ దహన కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఇదేవిధంగా నిర్వహించడంలో మెలియాపుట్టి వేణు వేణుగోపాలస్వామి డోలోత్సవం పేరు గావించిందని చెప్పాలి. సోమవారం నుంచి తొమ్మిది రోజులపాటు జరగనున్న ఈ జాతరలో రకరకాల జానపద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## సింహాచలంలో కమనీయం అప్పన్న కల్యాణం



సింహాచలం(విశాఖపట్నం) శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ముగిసిన అమ్మవారి మారు జాతర



చీపురుపల్లి మార్చి 24 మేజర్ న్యూస్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మారు జాతర ఆదివారం ఘనంగా ముగిసింది. మూడు రోజుల యాత్ర అనంతరం వచ్చే ఆదివారం మారు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తెల్లవారు జామున నుంచే ఆలయానికి చేరుకుని మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు రూ.10, 20 దర్శనం లైన్లు ఏర్పాటు చేశారు. కాగా ఉచిత దర్శనం కోసం చూసిన భక్తులకు నిరాశే మిగిలింది. ఉచిత దర్శనం కల్పించక పోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్న సమారాధనకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు మూడు వేల మందికి అలయకమిటి అన్నసంతర్పణ నిర్వహించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద్, సూరు కుమార్, కంది శ్రీరాములు, వంకల కృష్ణ, అడ్డాల రవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరకి ప్రాణదానం



గాజువాక , మేజర్ న్యూస్ ఎంతోమంది రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోతున్నారని సంకల్పంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు డి 201ఎ రీజన్-4 లో ఉన్న వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాత గాజువాక 66వ వార్డు కైలాస నగర్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి దగ్గర ఉన్న శ్రీ వాసవి ఆర్యవైశ్య గుండా గురుమూర్తి కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఎంతోమంది రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఇటువంటి రక్తదాన శిబిరాలు పెట్టి ఎంతోమందికి ప్రాణాలు పోస్తున్న వందే భారత్ బ్లడ్ బ్యాంక్ వారికి మా వాసవి క్లబ్ సభ్యులందరికీ అభినందనలు అని తెలియజేశారు.ఈ రక్తదాన శిబిరానికి సుమారు 100 మంది పాల్గొన్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం కు ప్రోగ్రాం చైర్మన్ గా చెక్క బంగార్రాజు, కో ఆర్డినేటర్ కొల్లూరు రమేష్, కుమార్ గుప్తా, రీజియన్ చైర్మన్ కేసారపు నాగేశ్వరావు, కేసారపు సతీష్, కట్టా సతీష్, సాయిరాం , క్లబ్స్ అధ్యక్షులు తదితరు పాల్గొన్నారు

# ప్రభుత్వ గిరిజన పాఠశాల అభివృద్ధికి చైతన్య స్రవంతి చేయూత:సంస్థ అధ్యక్షురాలు

## డాక్టర్ షిరీన్ రహమాన్ వెల్లడి



విశాఖపట్నం, మార్చి 24, మేజర్న్యూస్:శాఖ ఏజెన్సీలో గల ఒక ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తగు చేయూత ఇస్తున్నామని చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ చెప్పారు.చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ డాబాగార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.గిరిజన యువకుడు గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశాక డీఎడ్లో శిక్షణ పొందారు. ఆ గిరిజన యువకుడు లకే సూరిబాబుది జీ. మాడుగుల మండలంలోని ఎం. సంగం సొంత గ్రామం. 2006లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడుగా నియమితులయ్యారు.స్కూల్లో పిల్లల కోసం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. అక్కడ విద్యార్థులు సంఖ్య 10 నుంచి 36కి చేర్చారు.. ప్రభుత్వం రేకుల షేడ్ మాత్రమే ఏర్పాటు చేసింది.బెంచీలు తక్కువగా వున్నాయి.ఇది తెలుసుకున్నాక అమెరికాలో వున్న స్నేహితులు స్పందించి చేయూత ఇచ్చారని వారికి సూరిబాబు ధన్యవాదాలు తెలిపారు. తనకు భావరాజు సర్వేశ్వరరావు, వెంకటరత్నం ట్రస్ట్ ప్రదానం చేసిన అవార్డు కింద ఇచ్చిన రూ.50 వేలు నగదుకి అదనంగా రూ .15 వేలు కలిపి మొత్తం 65వేల రూపాయలను 13బెంచీలు కొనుగోలుకు సూరిబాబుకి చైతన్య స్రవంతి అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ అందజేశారు. యూఎస్లో ఉన్న తనయుడు సమీర్ సిఫార్సుపై ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు.ఒన్ టౌన్ లోని మత్స్యకారులకు డ్రై ఫిష్ ఔట్ లెట్ దుకాణం ఏర్పాటుకు పోర్టు స్పాన్సర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్ అంబాసిడర్,ప్రొఫెసర్ బాలమోహన్ దాస్ మాట్లాడుతూ, చైతన్య స్రవంతి ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. భావ రాజు ఫౌండేషన్ ద్వారా సర్వేశ్వర రావు, వెంకటరత్నం కుటుంబం అవార్డు కింద ఇచ్చిన నగదుని మారుమూల గిరిజన ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలకు విరాళంగా అందజేయడం అభినందనీయంఅన్నారు. పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు లకేసూరిబాబు మాట్లాడుతూ, జీ. మాడుగుల మండలం ఎం.సంఘం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలకు వసతి, బెంచీలు లేకపోవడన్ని గమనించిన డాక్టర్ షిరీన్ రహమాన్ అందించిన సహకారంకు ధన్యవాదాలు తెలిపారు.ఏయూ హైస్కూల్లో చదివిన విద్యార్థులు జస్వంత్,రవిలు రోబోటిక్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో వారిద్దరికీ చెరో రెండు వేల రూపాయల నగదు పురష్కారాన్ని చైతన్య స్రవంతి అందజేసింది.భావరాజు సర్వేశ్వరరావు, వెంకటరత్నం ట్రస్ట్ అవార్డు పొందిన డాక్టర్ షిరీన్ రహమాన్ ను చైతన్య స్రవంతి సభ్యులు విజయ, రుకియభాను తదితరులు ఘనంగా సన్మానించారు

## రాజాధిరాజ వాహనంపై కల్యాణ వేంకటేశ్వరుడు



నక్కపల్లి, మార్చి 24: మండలంలోని ఉపమాక క్షేత్రంలో స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ, తోట ఉత్సవం జరిగింది. ఆలయానికి 2 కి.మీ దూరంలో సీహెచ్ఎల్ పురం వద్ద వున్న స్వామివారి తోటకు రాజాధిరాజ వాహనంపై స్వామివారిని అలంకరించి తీసుకెళ్లారు. అక్కడ వున్న రాతి కల్యాణ మండపంపై పూజా కార్యక్రమాలు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. తదుపరి రాత్రి మాడవీధుల్లో తిరువీధి సేవ జరిగిం ది. ఆదివారం కూడా ఉపమాక వెంకన్న ఆలయాన్ని రికార్డు స్థాయిలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో వున్న క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అనిర్వహించిన పండిత సభ (సదస్యం) విశేషంగా అలరించింది. తోట ఉత్సవంలో భాగంగా ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేశారు

## గ్రీన్ బెల్ట్ లో ఫార్మా పైప్ లైన్ పనులను నిలుపుదల చేయాలి



పరవాడ మార్చి 24, మేజర్ న్యూస్: మండలంలో గల తాడి గ్రామానికి అనుకున్న గ్రీన్ బెల్ట్ లో నుంచి రాంకీ యాజమాన్యం అక్రమ పైపులైను నిలిపివేయాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. తాడి గ్రామం తరలించిన తర్వాత ఏమైనా చేసుకోండి గ్రామాన్ని తరలించిన వరకు పైపులైన్ నిలిపివేయలని గ్రామస్తులందరూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించింది గ్రామ పెద్దలు మాదంశెట్టి నీల బాబు బొడ్డపల్లి అప్పారావు గంగిరెడ్డి కనకరాజు జుత్తుకమాదాలరావు కోమటి కులదీప్ రాజ్ మాదంశెట్టి సూరిబాబు కోమటి అచ్చు బాబు కోమటి సూరిబాబు గొల్లవి లచ్చి బాబు సాలాపు రాజు కోమటి శివాజీ కోరుకొండ పైడి రాజు నల్ల పరంటయ్య గొల్లవిల్లి సత్తిబాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగని శెట్టిసత్యనారాయణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బొత్స ఝాన్సీలక్ష్మీ కె.కె రాజు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ జీవీఎంసీ 42వ వార్డు పరిధి రైల్వే న్యూ కోలని మసీదు లైన్ లో స్థానిక ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్.సీ.పీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీ విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు పాల్గొన్నారు.ఈమేరకు ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్లో ముస్లిం లకు వివిధ రకాల ఆహార పదార్థాలను వారి చేతుల మీదుగా అందజేశారు.రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ కె.కె రాజు కోరారు.ఇఫ్తార్ విందులో చుట్టూ ప్రకల మస్జీద్ ల నుండి పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ రెహమాన్ గారు,ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు,హెచ్.ఐ ఫారుకి,కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి , శ్రీనివాసరావు,బర్కత్ అలి,కె.వి.ఎన్ శశికళ,కె.అనిల్ కుమార్ రాజు,కో-ఆప్షన్ సభ్యులు షరీఫ్,ఆళ్ల శివ గణేష్,కెవి బాబా,బిలాల్,కఫ్ఫర్, అహ్మద్,లంకా భాస్కర్,బులుసు జగదీష్,కె.పి రత్నాకర్,దుప్పలపూడి శ్రీనివాసరావు,హబీబ్,షేఖ్ బాబ్జి,రియాజ్,జఫ్రుల్లా,బొడ్డేటి గంగా మహేష్,సంతోష్,42వార్డు సీనియర్ నాయకులు,మహిళలు,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొణతాలకు మద్దతు తెలిపిన శిష్ట కరణ సాధికార సమితి.

అనకాపల్లి, మార్చి 24, మేజర్ న్యూస్: జనసేన,తెలుగుదేశం, బిజెపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణని అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర శిష్ట కరణ సాధికార సమితి నాయకులు అక్కు మహంతి రాజా, అనకాపల్లి జిల్లా కన్వీనర్ జక్కువ వెంకట గోపీనాథ రావు పట్నాయక్ ఆదివారం కలసి మద్దతు తెలియజేసారు. శిష్ట కరణ కులానికి బీసీ డీ తేవడానికి కీర్తి శేషులు వై ఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కృషి చేసిన రామకృష్ణకి రాబోయే ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# డాక్టర్ రామ్మోహనరావుకు ఘన సన్మానం

## సన్మానించిన సూర్య ప్రకాష్ తదితరులు



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో శ్రీసీతారామ మందిర పున: ప్రతిష్ట మహోత్స వములు సందర్భముగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా హైదరాబాద్ కేర్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ సూర్య ప్రకాశరావుతో పాటు రావుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుల్ల అన్నపూర్ణ మ్మ, బొబ్బిలి ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్ నరేష్ లు శాలువ కప్పి డాక్టర్ రామ్మోమోహనరావును ఘనంగా సన్మానించా రు. అనంతరం జరిగిన సమావేశం లో డాక్టర్ సూర్యప్రకాష్ మాట్లాడు తూ రావుపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహిం చిన ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించాలని పిలిచిందే తడవుగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సహాయం నిమిత్తం వచ్చేవారికి తనిఖీలు నిర్వహించిన డాక్టర్ రామ్మోహ నరావును అభినందించారు. ఈకార్యక్రమంలో గుంట్రేడ్డి హరి కుమార్, గుల్ల శంకరరావు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముగిసిన అమ్మవారి మారు జాతర

## అన్నసమారాధనకు విశేష స్పందన



**చీపురుపల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మారు జాతర ఆదివారం ఘనంగా ముగిసింది. మూడు రోజుల యాత్ర అనంతరం వచ్చే ఆదివారం మారు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తెల్లవారు జామున నుంచే ఆలయానికి చేరుకుని మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు రూ.10, 20 దర్శనం లైన్లు ఏర్పాటు చేశారు. కాగా ఉచిత దర్శనం కోసం చూసిన భక్తులకు నిరాశే మిగిలింది. ఉచిత దర్శనం కల్పించక పోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్న సమారాధనకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు మూడు వేల మందికి అలయకమిటి అన్నసంతర్పణ నిర్వహించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద్, సూరు కుమార్, కంది శ్రీరాములు, వంకల కృష్ణ, అడ్డాల రవి తదితరులు పాల్గొన్నారు.

# రామమందిర పునః ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, మన్యం జిల్లా వైకాపా అధ్యక్షులు పరీక్షిత్ రాజులు



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో శ్రీసీతారామ మందిర పున: ప్రతిష్ట మహోత్సవముల్లో భాగంగా ముగింపురోజైన ఆదివా రం మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం నియోజకవర్గం శాసనస భ్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు రామ మందిర పున: ప్రతిష్ట మహో త్సవంల్లో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈసందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పుష్పశ్రీ వాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైకాపా అధ్యక్షులు పరీక్షిత్ రాజులకు గ్రామ పురోహితులు బంకుపల్లి కృష్ణమూర్తి శర్మ తోపాటు, బంకుపల్లి సూర్యనారాయణ శర్మ, బంకుపల్లి లక్ష్మీనారాయణ శర్మ , బంకుపల్లి లలితా సింహాచల గురునాథశర్మలు ఆశీర్వచన ములను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) బోను వాగ్దేవి, చింతాడ తవిటాచారి, రంభ శరత్ కుమార్, మర్రాపు శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్



**తెర్లాం, మార్చి 24, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాగాం పాముల వలస నేమలాం తదితర గ్రామాల్లో సీఆర్పీఎఫ్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బొబ్బిలిరూరల్ సి. ఐ తిరుమల రావు అధ్వర్యంలో ఎస్. ఐ. ఆర్ రమేష్ లతోపాటు సీఆర్పీఎఫ్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి. ఐ. తిరుమల రావు మాట్లాడుతూ వచ్చేనెల ఏప్రిల్ మే నెలల్లో జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి. చైతన్యం కలిగించాలన్న ఉద్దేశ్యం తో నే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల నిభందనలు తు.చ. తప్ప కుండా పాటించాలని ఆయన పిలుపనిచ్చారు. కార్య క్రమంలో వారితో పాటు స్థానిక పోలీసులు సీఆర్పీఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## - గురువులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు
## - తోటపల్లి జడ్పీ హైస్కూల్లో చదువుకున్న విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**గరువుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** తోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 - 2010 సంవత్సరం మధ్యలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థు ల అపూర్వ కళయిక నిర్వహించిన సందర్భంగా చదువుకున్న రోజులలో తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని వారి వారి కుటుంబ పరిస్థితులు మరియు యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో విద్య నభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్య నేర్పిన గురు వులకు విద్యార్థులు పూల మొక్కలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యా యురాలు ప్రపూర్ణ మాట్లా డుతూ ఇలాంటి కార్యక్రమం చేయడంవలన పూర్వ విద్యార్థులుతో పాటు ఉపాధ్యాయులు కూడా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బెల్లాన చంద్ర శేఖర్, కిరణ్ కుమార్, అప్పల నాయుడు, సోమశేఖరరావు, విద్యార్థులు నరసింహ, సతీష్, పవన్ కుమార్ బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా సర్పంచ్ తెదేపాలో చేరిక



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 24, మేజర్‌న్యూస్:** విజయనగరం మండలం గుండాలపేట సర్పంచ్ కంది జగదీశ్వరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంది మహేష్, వార్డు మెంబర్లు తోపాటు 50 కుటుంబాల వారు ఆదివారం అశోక్ గారి బంగ్లాలో తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి సమక్షంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో చేశారు. ఈ సందర్బంగా వారిని పార్టీ కండువాతో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నరసింగరావు, ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు, మాజీ ఎం.పి.పి.కంది సాయి జగ్గారావు, ఎం.అప్పారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీహెచ్ సి సిబ్బంది సమయపాలన పాటించాలి

## - డి ఎమ్ అండ్ హెచ్ ఓ - బగాది జగన్నాధరావు



**గరుగుబిల్లి, మార్చి 24, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాధి జగన్నా ధరావు అన్నారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డుల ను ,మందుల నిల్వలను , పరిశీ లించారు. అనంతరం డిఎం అండ్ హెచ్ ఓ జగన్నాథరావు మాట్లాడు తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులకు కొరతలేదన్నారు. అదేవిధంగా ప్రిజం 10 పై ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రిజం 10 కార్యక్రమాలపై గర్భిణీలు, బాలింతలకు, అవగాహన కల్పించి వాటి ఉపయోగాలు గురించి వివరించడం జరుగు తుందన్నారు. ఆరోగ్యకర సమాజం ఆవిష్కృతం కావాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికాహారము మందులు వివిధ ప్రయోజనాలు అం దిస్తున్నాయని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.